01ATP05F_01ATP05F.qxd 05-02-2026 PM 10:47 Page 1





అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 06 ఫిబ్రవరి 2026 పేజీలు : 04


# సంపూర్ణ అక్షరాస్యతే అక్షరాంధ్ర లక్ష్యం

**- ఈ ఏడాది 1,25,578 మందిని అక్షరాస్యులుగా మార్చడమే లక్ష్యయం..- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "అక్షరాంధ్ర" కార్యక్రమం ద్వారా జిల్లాలోని నిరక్షరాస్యతను పూర్తిగా నిర్మూలించడమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. గురువారం అనంతపురం నగరంలోని మున్నా నగర్ లో ఉన్న వయోజన విద్యా కేంద్రమును జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రస్తుత విద్యా సంవత్సరంలో జిల్లాలో మొత్తం 1,25,578 మందిని అక్షరాస్యులుగా మార్చడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. డిఆర్డీఏ, డ్వామా, మెప్మా శాఖల ద్వారా వాలంటరీ టీచర్లను, అభ్యసకులను గుర్తించి, వారికి భోదనాభ్యసన ప్రక్రియను అందిస్తున్నట్లు వివరించారు. అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా మెప్మా పరిధిలోని స్వయం సహాయక బృందాల సభ్యుల్లో 37,500 మందిని, డీఆర్డీఏ ద్వారా 62,500 మందిని, ఉపాధి హామీ పథకం పరిధిలో 25,000 మంది వేజ్ సీకర్స్ ను అక్షరాంధ్ర కోసం ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులకు మొత్తం 100 గంటలపాటు చదవడం, రాయడం, ప్రాథమిక గణితం (కూడికలు, తీసివేతలు)పై భోదన అభ్యసన ప్రక్రియ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రక్రియను ప్రభుత్వం గుర్తించిన వాలంటరీ టీచర్లు ద్వారా నిర్వహిస్తున్నామని, ఇందుకోసం అవసరమైన పాఠ్య పుస్తకాలు, వర్క్ షీట్లు అందజేయడంతో పాటు, వీడియో పాఠ్యాంశాల ద్వారా కూడా బోధన కొనసాగుతున్నట్లు తెలిపారు. భోదనాభ్యసన ప్రక్రియ అనంతరం లబ్ధిదారుల సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు ఫిబ్రవరి చివరి వారంలో ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు, అలాగే మార్చి 29వ తేదీన వి.వీ.ఐ, న్యూ ఢిల్లీ వారిచే నీలివితిగి ఫైనల్ పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ వయసులో చదువు అవసరమా అనే సందేహాలు పక్కనపెట్టి, అక్షరాస్యత వల్ల భవిష్యత్తులో కలిగే ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. తల్లిదండ్రుల చదువు ద్వారా తమ పిల్లల యొక్క చదువు కూడా మెరుగు పడుతుందని, వ్యక్తిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకునే అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. జిల్లా అక్షరాస్యత రేటును గణనీయంగా పెంచేందుకు అధికారులు, వాలంటరీ టీచర్లు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అక్షరాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసి, అనంతపురము జిల్లాను సంపూర్ణ అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య ఉపసంచాలకులు సంపంగి వెంకటేశ్వర్లు, వయోజన విద్య సిబ్బంది సూర్యనారాయణ, శ్రీధర్, రమణ, లక్ష్మినారాయణ, లక్ష్మి ప్రసన్న మరియు ఆర్.పి.లు రాణి, సునంద, మాధవి, వాలంటరీ టీచర్ రాజ్యలక్ష్మి మరియు అభ్యాసకులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి

**కదిరి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

హాస్టల్ వార్డెన్ నుంచి బిల్లులు మంజూరుకై రూ.15వేలు లంచం తీసుకుంటున్న అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి బాలాజీని అవినీతి శాఖ అధికారులు హెడ్‌హ్యాండెడ్‌గా గురువారం పట్టుకున్నారు. అవినీతి నిరోధక శాఖ డిఎస్పీ ప్రసాద్‌రెడ్డి, సిఐ అమీద్‌ఖాన్‌లు తెలిపిన వివరాల మేరకు.. గాండ్లపెంట, నల్లచెరువు, కదిరి టౌన్‌కు వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మినారాయణ గత రెండు సంవత్సరాల క్రితం హాస్టల్‌కు సంబంధించిన పాత బిల్లులు మంజూరుకై అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి బాలాజీ నిత్యం హాస్టల్ వార్డెన్ లక్ష్మినారాయణకు లంచం ఇవ్వాలంటూ డిమాండ్ చేస్తున్నారన్నారు. గతంలో ఉన్న అధికారి తనపై కక్ష సాధింపుతో సస్పెండ్ చేసిందని, అనారోగ్య, ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నానని, బిల్లులు మంజూరు చేయించాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నప్పటికీ అతను వినలేదన్నారు. చివరికి న్యాయం జరగకపోవడంతో అవినీతి శాఖ అధికారులను ఆశ్రయించడంతో బాలాజీ లక్ష్మినారాయణ నుంచి రూ.15వేలు లంచం తీసుకుంటుండంతో పట్టణంలోని ఆయన నివాసంలో డిఎస్పీ ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారన్నారు. బాలాజీ విధుల్లో చేరినప్పటి నుంచి ప్పిటి వరకు తన డివిజన్ పరిధిలో ఎంత మొత్తం నిధులు డ్రా చేశారు, హాస్టళ్లకు ఏమేమి పంపిణీ చేస్తున్నారు అన్నదానిపై ఏసిబి అధికారులు ఏబిసి అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి కార్యాలయంలో విచారణ చేపట్టారు. అలాగే బాలాజీ సొంత గ్రామమైన రాయచోటి పట్టణంలో ఆయన నివాసంపై కూడా అధికారులు దాడులు చేసి అని అక్రమాస్తుల వివరాలు, తాను ఉపయోగిస్తున్న వాహనాలు పూర్తి విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ నిరుపేద విద్యార్థుల కడుపుకొట్టి అందిన కాడికి దోచుకుంటున్న అవినీతి సొర చేపను అవినీతి శాఖ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడంపై విద్యార్థి సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కదిరి డివిజన్‌లో నలుగురు వార్డెన్‌లను బినామీలుగా నియమించుకుని వసూలు చేస్తున్న అధికారులపై కూడా ఏసిబి అధికారులకు ఫిర్యాదు చేశారు. అవినీతి శాఖ వలలో పట్టుబడ్డ బాలాజీని అరెస్టు చేసి కర్నూలు న్యాయస్థానంలో హాజరు పరుస్తున్నట్లు డిఎస్పీ తెలిపారు. ఈ దాడుల్లో సిఐలు అమీద్‌ఖాన్, మోహన్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.



లంచం తీసుకుంటూ అవినీతి శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ ఎబిసిడబ్ల్యూ

# నార్సింపల్లికి అంతర్జాతీయ పరిశోధన బృందం రాక



అంతర్జాతీయ బృందానికి స్వాగతం పలుకుతున్న మహిళలు, అధికారులు

పంట పొలాలకు వెళ్లి రైతులతో మాట్లాడిన పరిశోధన బృందం



పంట పొలాలను పరిశీలిస్తున్న అంతర్జాతీయ పరిశోధన బృందం

**తాడిమర్రి, ఫిబ్రవరి 5 (ప్రభాత వార్త)**

ప్రకృతి వ్యవసాయం సాగు పై ఫ్రాన్స్ కు చెందిన అంతర్జాతీయ పరిశోధన బృందం పంటలపై అధ్యాయనం చేశారు. గురువారం తాడిమర్రి మండల పరిధిలోని నార్సింపల్లి గ్రామంలో రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించి రైతులతో నేరుగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నార్సింపల్లి గ్రామానికి విచ్చేసిన పరిశోధన బృందానికి ఏపీ సీఎన్ఎఫ్ అధికారులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారిని ఎద్దుల బండి పై ఊరేగించారు. అనంతరం రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న పంటలను జిల్లా ప్రాజెక్టు మేనేజర్ లక్ష్మా నాయక్, సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్. నవీన్ ఆధ్వర్యంలో డా.బ్రునో డోరియన్ (సీనియర్ ఎకనామిస్ట్), పీహెచ్‌డీ పరిశోధకురాలు క్యారీ లేఫాల్ట్ ప్రకృతి వ్యవసాయంపై సెమీడైరెక్టివ్ ఇంటర్వ్యూల ద్వారా సర్వే నిర్వహించారు. ముందుగా సీఆర్ పీ నబీ రసూల్‌తో మాట్లాడారు. తరువాత ఎటిఎం మోడల్ ,ఏ గ్రేడ్ మోడల్, పీఎండిఎస్ మోడల్స్ రకాల పంటలు పరిశీలించారు. వారితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో ఇతరపంటలు సాగు చేస్తున్న రైతులను కూడా కలిసి పంటల వివరాలను అడిగి వాటిపై అధ్యయనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ వైఎస్ఎస్ సిబ్బంది ఏంటి హరికుమార్,గంగమ్మ, ఎల్ వన్ నారాయనప్ప , ఎన్ఎఫ్ఐ శ్రీహర్ష, ముత్యాలప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్,మే నెలల్లో జిల్లాకు కొత్త ఆర్టీసీ బస్సులు

**- అనంతపురం నగరానికి 10 ఎలక్ట్రిక్ సిటీ సర్వీస్ బస్సులు - 1.80 కోట్లతో ఆర్ఎం ఆఫీస్ కు భూమి పూజ చేసిన నాగరాజు, దగ్గుపాటి**



బస్టాండు పైన ఆర్ ఎం కార్యాలయానికి భూమి పూజ చేస్తున్న రీజినల్ చైర్మన్ పూల నాగరాజు, ఎమ్మెల్యే దగ్గుబాటి తదితరులు

**అనంతపురం, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త**

ఏప్రిల్, మే నెలలో అనంతపురం జిల్లాకు నూతన ఆర్టీసీ బస్సులు రాబోతున్నాయని ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ పూల నాగరాజు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ లు తెలిపారు. గురువారం అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో రీజినల్ మేనేజర్ కార్యాలయానికి వారు భూమి పూజ చేశారు. రెండు కోట్ల రూపాయలతో చేపట్టిన ఈ పనులను ఛైర్మన్ పూల నాగరాజు, ఎమ్మెల్యే దగ్గుపాటి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం శ్రీలక్ష్మి, డిఎం, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ఆర్ఎం కార్యాలయం పెండింగ్ లో వాటి నిర్మాణం కోసం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఛైర్మన్ పూల నాగరాజు రూ. 1.80 కోట్లు నిధులు తీసుకొచ్చారన్నారు. నాగరాజు ఛైర్మన్ అయ్యాక రూ.20 కోట్లతో రీజనల్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. ఆర్టీసీ బస్టాండ్లలో పరిస్థితులు పూర్తిగా మారాయన్నారు. ఉద్యోగుల సమస్యలు కూడా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. నగరంలో జనాభా పెరుగుతున్న దృష్ట్యా 10 సిటీ సర్వీసులు తీసుకురాబోతున్నామని.. ఇందుకు పది ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించినట్లు తెలిపారు. స్త్రీశక్తి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలందరికీ ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారన్నారు. ఇప్పుడు శ్రీకాకుళం నుంచి హిందూపురం వరకు మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారన్నారు. అంతే కాకుండా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా 20 నెలల్లోని రూ. 130 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామన్నారు. ఛైర్మన్ పూల నాగరాజు మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఆర్టీసీని పూర్తిగా నిర్వీర్యం చేశారని, ఉద్యోగుల గురించి గానీ ప్రయాణికుల సౌకర్యాలు గురించి పట్టించుకోలేదన్నారు. తమ రీజనల్ పరిధిలో తాను ఛైర్మన్ గా వచ్చినప్పటి నుంచే రూ.20 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. గుత్తి బస్టాండ్ నిర్మాణాన్ని రూ. 5 కోట్లు పనులు ప్రారంభించామన్నారు. రాయదుర్గంలో 60 లక్షల రూపాయలతో బస్టాండ్ ఆధునీకరణ చేస్తున్నామని, మడకశిర డిఎం కార్యాలయాన్ని 30 లక్షల రూపాయలతో, హిందూపురం బస్టాండ్ లో 10 లక్షల రూపాయలతో ప్రయాణికుల సౌకర్యం కోసం పలు నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. కదిరి, ధర్మవరం, పెనుకొండలో కూడా ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని వివరించారు. మూడు దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న ఆర్ఎం కార్యాలయానికి రెండు కోట్ల రూపాయలతో భూమి పూజ చేసినట్లు ఆయన వివరించారు. ప్రయాణికులు ఎక్కడా ఇబ్బంది పడకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామని అదే సమయంలో ఉద్యోగుల సమస్యలు కూడా దీర్ఘకాలికంగా ఉన్న వాటిని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఎంప్లాయిస్ మెడికల్ అన్ ఫిట్ విషయంలో మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకొని 2000 కుటుంబాలకు న్యాయం చేశారన్నారు. ప్రమోషన్ల విషయంలో కూడా వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఏప్రిల్, మే నెలలో కొత్త ఆర్టీసీ బస్సులు రాబోతున్నట్లు ఆయన వివరించారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటికే లక్షలాది మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని తెలిపారు..

# రైతు పక్షపాతి చంద్రబాబు నాయుడు

**- పట్టు రైతులకు సబ్సిడీ పరికరాల పంపిణీ చేసిన మంత్రి సవిత**




మాట్లాడుతున్న మంత్రి సవిత

**పెనుకొండ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టు రైతులకు విస్తృత స్థాయిలో సబ్సిడీతో కూడిన పరికరా లను అందజేస్తోందని మంత్రి సవిత తెలిపారు. పెనుకొ ండ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం, భువన విజయం ప్రాం గణ ంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో పట్టు రైతు లకు సబ్సిడీతో కూడిన పట్టు పరిశ్రమ పరికరాలను మంత్రి సవిత పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి రైతులతో మాట్లా డుతూ సబ్సిడీ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పరికరాలు సక్రమంగా అందు తున్నాయా లేదా అని అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ, రైతుల పక్షపాతిగా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నిలిచారని అన్నారు. రాయలసీమ ప్రాంతానికి సాగునీటితో పాటు తాగునీరు అందించిన ఘనత కూడా చంద్రబాబు నాయుడు కే దక్కు తుం దని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో పట్టు రైతులకు తగిన సబ్సిడీలు అందలేదని మంత్రి సవిత విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం సిరికల్చర్ రైతులకు సబ్సిడీ షెడ్లు, ఆధునిక పరికరాలు పురుగుల మందులు అందజే స్తున్నామని తెలిపారు.పట్టు రైతుల ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుం టోం దని ఆమె పేర్కొ న్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల రైతులకు 90 శాతం సబ్సిడీతో పట్టు పరిశ్రమ పరికరాలు,బీసీ వర్గాల రైతులకు 75 శాతం సబ్సిడీ అందజేస్తున్నామని స్పష్టం చేశారు. రైతుల ఆదాయం పెంచడం, పట్టు పరిశ్రమను మరింత అభివృద్ధి చేయడమే ప్రభు త్వ లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు.పట్టు సాగు చేసే రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియో గం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ ఆనం ద్ కుమార్, సిరికల్చర్ జెడి శోభారాణి, పెనుగొండ డివిజన్ ఏడి ఉమామహే శ్వరరావు, సిరికల్చర్ ఆఫీసర్ నాగార్జున, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పట్టు రైతులకు సబ్సిడీ పరికరాలు అందజేస్తున్న మంత్రి

# రాయదుర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా : కాలవ శ్రీనివాసులు



మాట్లాడుతున్న ఏమ్మెల్యే కాల్వ.



మహిళలకు ఇళ్ల పట్టాల పంపిణీ చేస్తున్న కాల్వ శ్రీనివాసులు

**రాయదుర్గం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

రాబోవు రోజుల్లో రాయదుర్గం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధికి అసలు సిసలు చిరునామాగా మారుస్తానని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ప్రకటించారు. రాయదుర్గం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణంలో గురువారం నిర్వహించిన ఇంటిపట్టాల పంపిణీ కార్యక్ర మంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్య మం త్రి చంద్రబాబు పాలన అనుభవం, దార్శనికత, వ్యక్తిగత పరిచయాలతో పాటు నిరంతరం శ్రమించేతత్వం నేడు ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు దూసుకెళ్లేలా చేస్తున్నాయన్నారు. వీటితో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం, మంత్రి నారా లోకేష్ సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యతతో రాష్ట్రం సంక్షోభం నుంచి గట్టెక్కగలుగుతోందన్నారు. ఇతర దేశాల నుండి ఆంధ్ర రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వరదలా తరలిరావడం వెనుక వీరి కఠోర శ్రమ ఉందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులను ఆకర్షిం చడం, పెట్టుబ డిదారులను మెప్పించడం ఆషా మాషీ వ్యవహారం కాదన్నారు. కూటమి పాలనపై సంపూర్ణ విశ్వాసంతో వందల మంది రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ముందుకొస్తున్నారన్నారు. వీటి ద్వారా లక్షలాది మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా లభిస్తాయ న్నారు. మరోవైపు రాష్ట్రంలో మౌలిక వసతులు, రహదారులు, వ్యవసాయ, సాగునీటి ప్రాజెక్టులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం కొత్త పుంతలు తొక్కుతోందన్నారు. ముఖ్యంగా పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, మహిళలకు, బాలికలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, అన్నదాతలకు పెట్టుబడి రాయితీ, తల్లికి వందనం పేరుతో చదువుకుంటున్న పిల్లలకు ఆర్థిక సహాయం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తోందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పక చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ కలలుగన్న సంక్షేమ శ్రేయో రాజ్య స్థాపనలో భాగంగా ఇల్లులేని ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వడమే లక్ష్యంగా చంద్రబాబు ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అందులో భాగంగా రాయదుర్గం నియోజక వర్గంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు 4126 మం ది పేదలకు ఇళ్ల పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లను పంపిణీకి సిద్ధం చేశామ న్నారు. ఈరోజే భారీ స్థాయిలో 3వేల మందికి పట్టాలు పంపిణీ చేయడం తన జీవితంలో మర్చిపోలేనన్నారు. రాయదుర్గం నియోజకవర్గ సంక్షేమ చరిత్రలో ఈరోజు నిజంగా సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ అధ్యాయ మని కాలవ హర్షం వ్యక్తపరిచారు. భవిష్యత్తులో పేదలకు పూర్తిస్థా యిలో శాశ్వత గృహ నిర్మాణం అమలు చేసి తీరతామన్నారు. రాయదుర్గాన్ని అన్ని విధాల పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. వైసీపీకి ఆ చిత్తశుద్ధి ఏదీ..? 2019 ఎన్నికల్లో ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలను వైసీపీ ప్రభుత్వం నయవంచనకు గురిచేసిందని కాలవ ఈ సందర్భంగా ధ్వజమెత్తారు. ఐదేళ్ల పాలనలో ఏనా డు జగన్ రెడ్డి ప్రజల అవసరాలు గుర్తించి అందుకు అనుగుణంగా పనులు చేపట్టలేదన్నారు. ప్రతి అడుగులోనూ స్వార్థం, రాజకీయ లబ్ధి, వ్యక్తిగత ప్రయోజనాలనే అప్పట్లో జగన్మోహన్ రెడ్డితో పాటు ఆ పార్టీ నాయకులు చూసుకున్నారన్నారు. రైతుల పట్ల సీమ ప్రయోజనాల పట్ల సీమ భవిష్యత్తు పట్ల ఏనాడు ఆలోచించిన పాపాన పోలేదన్నారు. బలితెగి ంపు రాజకీయాలతో పబ్బం గడుపుకుంటూ కాలయాపన చేస్తూ రాష్ట్రాన్ని ముఖ్యంగా రాయలసీమ ప్రాంతాన్ని మరింత వెనుకబాటుకు గురిచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీమ వెనుకబాటును బూచిగా చూపుతూ తీరని ద్రోహం చేసిన ఈ నాయకులు నేడు కూటమి ప్రభుత్వంపై బురద చల్లటాని కి ప్రయత్ని స్తున్నారని విమర్శిం చారు. గత టిడిపి పాలనలో అయినా, ప్రస్తుత కూటమి ప్రభు త్వంలో నైనా రాయదుర్గం ప్రాంతంపై ఆయనకు ఎనలేని ప్రేమ, మమకా రం, ఆప్యా యత కొనసాగు తున్నాయన్నారు. తాను ఎప్పుడూ ఏ ఫైల్ తీసుకెళ్లిన మంజూరు చేస్తూ వస్తున్నారన్నారు. సంబంధిత అధికారులకు కూడా తన పనులు ఏమైనా ఉంటే త్వరగాచేసి పంపమని ఆదేశాలు ఇస్తున్నా రన్నారు. తనపట్ల ఆయన చూపుతున్న ఆప్యాయత ఎన్నటికీ మరచిపో లేనన్నారు. ఆయన నాయకత్వంలో పని చేస్తున్నందుకు చాలా గర్వంగా ఉందన్నారు. ప్రతి ఇంట్లో దేవుడికి దండం పెట్టుకునే సమయంలో ముఖ్యమ ంత్రిగా చంద్రబా బునాయుడు రాష్ట్రానికి సుదీర్ఘ కాలం పాటు కొనసాగేలా పేదలు ప్రార్థించా లన్నారు. ప్రజల సహకారంతో ఆయన రాష్ట్రానికి మరెంతో సేవ చేయాలని కోరుకోవాలని ఎమ్మెల్యే కాలవ సూచించారు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గొడిసెలపల్లి హనుమంత రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టరులు నాగల్లీ రాజు, పోరాళ్ల పురుషోత్తం, ఉప్పర ఆనంద్, పట్టణ టిడిపి అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, జిల్లా ఉపాధ్యక్షుడు లాలేప్ప, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, మండలాల కన్వీనర్లు కాలవ సనన్న, మోహన్ రెడ్డి, వన్నారెడ్డి, బలరామిరెడ్డి, హనుమంతుతో పాటు మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ గాజుల వెంకటేశులు, కడ్డిపూడి మహబూబ్ బాషా, పూజారి శివప్రసాద్, కౌన్సిలర్ పద్మావతి, ప్రశాంతి, బండి భారతి, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు మహిళలు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు..

# కృష్ణా జలాలతో పుట్టపర్తి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తాం

**పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**



హంద్రీనీవా కాలువ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**శ్రీ సత్యసాయి జిల్లా, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త ప్రతినిధి**

గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో రైతులకు నీళ్లు ఇచ్చిన చరిత్ర లేదని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి విమర్శించారు. కొత్తచెరువు మండలం రైల్వే స్టేషన్ సమీపంలోని హంద్రీనీవా కాలవలో ప్రవేశిస్తున్న కృష్ణా జలాలను పరిశీలించారు. అక్కడ పంటలు సాగుచేసిన రైతులతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు రైతులతో ముఖా ముఖి మాట్లాడి గత వైసిపి ప్రభుత్వం రైతులకు చేసిన మేలు ,ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెరువులను నింపి ఆయకట్టుకు ఇస్తున్న నీటిపై వారు అడిగి తెలుసుకున్నారు. రైతులకు నీళ్లు ఇచ్చిన చరిత్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 19 మాసాల్లో రాయలసీమలోని అన్ని ప్రాజెక్టులు కృష్ణా జలాలతో నింపి అన్ని చెరువులకు నీటిని అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు దక్కుతుందన్నారు. రాబోయే ఈ ఐదేళ్ల పాలనలో పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులతోపాటు రెండు రిజర్వాయర్లను కృష్ణా జిల్లాలతో నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. హంద్రీనీవా ప్రాజెక్టుకు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ రూపకల్పన చేస్తే దాన్ని ఆచరణలోకి తీసుకొచ్చిన అపర భగీరథుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడనీ కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతి అని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతులకు కనీసం మూరెడు పొడవు కూడా డ్రిప్ స్ప్రింకర్లు కూడా అందించలేక పోయిందని అలాంటి వైసీపీ నేతలు ఈ రాష్ట్రానికి అవసరమా అని ప్రశ్నించారు. రైతుల సంక్షేమానికి అహర్నిశలు పిలిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఏపీ రైతాంగం ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు పత్తి చంద్రశేఖర్, పూల శివప్రసాద్ , సామకోటి ఆదినారాయణ , ఒలిపి శ్రీనివాసులు రామకృష్ణ సాలక్కగారి శ్రీనివాసులు, విజయకుమార్ , బోయ రామాంజనేయులు శ్రీరామ్ రెడ్డి ,మల్లి రెడ్డి ,శెట్టి వారి జయచంద్ర, గోపాల్ రెడ్డి,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కౌన్సిల్ ఎన్నికల బరిలో డాక్టర్ బివి రమణ




మాట్లాడుతున్న డాక్టర్ బి.వి రమణ

**హిందూపురం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఎన్నికల బరిలో హిందూపురంలో ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బి వెంకటరమణ పోటీ పడుతున్నారు. ఈ మేరకు స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ నరసింహారెడ్డి తోపాటు పలువురు డాక్టర్లు మీడియా సమావేశానికి హాజరై మద్దతు పలికారు. డాక్టర్ బివి రమణ మాట్లాడుతూ ప్రోగ్రెసివ్ డాక్టర్స్ ఫోరం తరపున తాను ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 55,500 మంది డాక్టర్లు ఇందులో ఓటర్లు గా ఉన్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమైన సలహాలు, విధానపరమైన నిర్ణయాలు తీసుకునే అధికారిక ఏపీ మెడికల్ కౌన్సిల్ ఎన్నికలు 2006 సంవత్సరం తర్వాత ఇదే తొలిసారి జరుగుతున్నాయని, 13 మంది రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల స్థానాల కోసం జరుగుతున్న ఈ ఎన్నికల్లో 84 మంది పోటీలో ఉన్నారని చెప్పారు. ఈనెల 9న ఆన్ లైన్ ఓటింగ్ విధానం ద్వారా ఎన్నిక జరగనుంది అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా నుంచి తాను మాత్రమే పోటీ చేస్తున్నానని, సొంత జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా డాక్టర్లతో తనకున్న సత్సంబంధాల వల్ల తను విజయం సాధిస్తానని డాక్టర్ రమణ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రధానంగా డాక్టర్లు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, కృషి చేస్తానని చెప్పారు. అర్హత లేని ఆర్ఎంపీలు వైద్య రంగానికి, ముఖ్యంగా పేషంట్లకు ప్రాణాంతకంగా మారారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కడైనా ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురి అయితే గోల్డెన్ అవర్ లా చెప్పబడే కొన్ని గంటల్లోపే అర్హత ఉన్న డాక్టర్ తో వైద్యం తీసుకోవాల్సి ఉంటుందని ఇందులో ఆలస్యం జరిగితే ఆ రోగి ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని చెప్పారు. ప్రజలు, ప్రభుత్వాలు దీనిని గుర్తించాల్సిందని అన్నారు. మరోవైపు ఎంతో వ్యయ ప్రయాసల నోర్చి ఎంబిబిఎస్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి ఒక క్లినిక్ పెట్టుకోవాలని భావిస్తే ఎన్నో రకాల పర్మిషన్లు తీసుకోవాలని వేధిస్తున్నారు అన్నారు. అన్ని పర్మిషన్లు సింగిల్ విండో ప్రాతిపదికన మంజూరు చేయాలని కోరారు. మరోవైపు డాక్టర్లపై దాడులు పెరిగిపోయాయని, వీటిని ఎదుర్కొనేందుకు కూడా చట్టపరంగా కావాల్సిన చర్యలను ప్రభుత్వం తీసుకోవాల్సిందన్నారు. డాక్టర్ అంటే దేవుడు కాదని.. రోగుల ప్రాణాలను రక్షించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తాడని చెప్పారు. అనేక అంశాలపై డాక్టర్లకు అండగా నిలిచి సమస్యల పరిష్కారానికి ధైర్యంగా నిలబడతానని డాక్టర్ రమణ ప్రకటించారు. సమావేశంలో డాక్టర్ రోహిల్, డాక్టర్ చక్రధర్, డాక్టర్ విశ్వనాథ్, డాక్టర్ ఆయేషా, డాక్టర్ సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో చేనేత పరిశ్రమకు తీవ్ర అన్యాయం

**ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం**



సమావేశంలో మాట్లాడుతున్న చేనేత కార్మిక సంఘం నాయకులు

**సోమందేపల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

కేంద్రం ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో చేనేత పరిశ్రమకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు శీలా నారాయణ స్వామి విమర్శించారు దేశవ్యాప్తంగా 35 లక్షల చేనేత మగ్గాలు ఉన్నాయని చేనేత మీద ఆధారపడి ఎనిమిది కోట్ల మంది కార్మికులు ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ వారు జీవిస్తున్నారని సుమారుగా 51 లక్షల కోట్ల బడ్జెట్లో చేనేతకు 200 కోట్లు రూపాయలు మాత్రమే కేటాయించడం చాలా దారుణమైన పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చేశారు చేనేత పరిశ్రమ నానాటికి దిగజారి పోతోందని చేనేత పరిశ్రమలో పనులు లేక చాలీచాలని కూలీలు ఒక పక్క మరియు రంగులు, రసాయనాలు, పట్టు, నూలు, మరియు జరి ముడి సరుకు ధరలు నానాటికి ఆకాశమే హద్దుగా విపరీతంగా పెరిగిపోతుండడంతో మరో ప్రక్కన వారు తయారుచేసిన చీరలకు గిట్టుబాటు ధర లేక,చేనేత పరిశ్రమపై ఆధారపడిన కుటుంబాలు వారి జీవన పరిస్థితి అగమ్య గోచరంగా ఉందన్నారు పెరిగిపోతున్న ముడి సరుకు ధరలను అదుపు చేయలేకపోగా బడ్జెట్లో కనీసం 10,000 కోట్లు రూపాయలు అయినా కేటాయించవలసి ఉండగా నామమాత్రంగా 200 కోట్లు మాత్రమే కేటాయించి కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు చేనేత కార్మికుడు చాలీచాలని కూలీలు అప్పుల బాధతో ఆత్మహత్యలు పరంపర కొనసాగుతుంటే కనీసం వారిని బ్రతికించి చేనేత పరిశ్రమను కాపాడవలసిన కేంద్ర ప్రభుత్వం, నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తుందని ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం మండల సమితి సభ్యులు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం మండల సమితి సభ్యులు కొత్తపల్లి బెస్త కిష్టప్ప, శంకర,పురుషోత్తం, దేవాంగం వెంకటేశులు, రంగేపల్లి రాజు పాల్గొన్నారు.

## అభివృద్ధి పై చర్చకు మేము సిద్ధం,మీరు సిద్ధమా

**టిడిపి నేతలు వైసీపీ నేతలకు సవాల్**



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నేతలు

**రొళ్ల ఫిబ్రవరి5 ప్రభాతవార్త**

అభివృద్ధి పై చర్చకు మేము సిద్ధం,మీరు సిద్ధమా అని టిడిపి మండల కన్వీనర్ ఈరన్న, సింగ్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, వైసీపీ నేతలకు సవాల్ విసిరారు. గత ఐదేళ్లలో వైసీపీ రాష్ట్రాన్ని ఎలా దోచుకున్నారో,ప్రజలపై ఎంత ఆర్థిక భారాన్ని మోపారో గణాంకాలతో సహా చర్చకు వస్తే వివరిస్తామన్నారు. ఈ మేరకు గురువారం రొళ్ల మండలం సింగల్ విండో కార్యాలయంలో సింగల్ విండో అధ్యక్షులు కన్వీనర్లతో పాటు,మండల బీసీ సెల్ అధ్యక్షులు నాగరాజ్, మాజీ ఎంపీపీ కృష్ణప్ప,యువ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రే గౌడ్, క్లస్టర్ కన్వీనర్ మంజునాథ్,మీ సేవా వేంకటేశ, ఆనంద్,భరత్ తదితర నేతలు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. వైసిపి పాలనలో మండలంలో ఆర్థిక విధ్వంసం జరిగిందన్నారు. అవినీతి చేసి వైసీపీ నేతలు కూటమిపై నిందలు వేయడం సమంజసం కాదన్నారు. స్థానిక జడ్పీటీసీ కూటమి ప్రభుత్వంపై నిందలు వేయడం తప్ప మండలానికి చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. వైసిపి హయంలో గుంతలు పడిన రోడ్డుకు తట్టెడు మట్టి వేసిన దాఖలాలు లేవన్నారు. ఇటీవల జరిగిన ఎంపీపీ ఎన్నికల్లో కూడా జెడ్పిటిసి వెనకే ఉండి చక్రం తిప్పారన్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థిని ఎంపీపీ చేశారని మండిపడ్డారు. వైసీపీకి వ్యతిరేకంగా పనిచేసిన ఇండిపెండెంట్ ఎంపీటీసీని ఎంపీపీగా ప్రకటిస్తారని వైసీపీ పార్టీ నేతలను ప్రశ్నించారు. వైసీపీ నేతలకు దమ్ము ధైర్యం లెక్కనే ఇండిపెండెంట్ అభ్యర్థినీ ఎన్నుకొని ఎంపీపీ చేశారని విమర్శించారు. గత ఐదేళ్లలో వైసీపీ హయంలో జరిగిన అభివృద్ధికి ప్రస్తుత కూటమి ప్రభుత్వం 18 నెలలలో జరిగిన అభివృద్ధి పై జడ్పిటిసి చర్చకు రావాలని పిలుపునిచ్చారు. తాము గత ప్రభుత్వం,ప్రస్తుత ప్రభుత్వం హయంలో జరిగిన అభివృద్ధి పై ఎక్కడ చర్చ పెట్టిన రావడానికి సిద్ధమే అన్నారు.

## పోస్ట్మాస్టర్ ఉత్తమ సేవకు గుర్తింపు

**అమరాపురం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**



అవార్డు అందజేస్తున్న దృశ్యం

అమరాపురం, హేమావతి పోస్ట్ ఆఫీస్ లలో గ్రామీణ జీవిత బీమా పాలసీల సేకరణలో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు మాల్యవంతం హాలుకూరు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మధుసూదన్ మరియు వలస పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ శివలింగలను ఉత్తమ సేవకు నిదర్శనంగా పోస్టల్ శాఖ అధికారులు ఘనంగా సత్కరించారు. అమరాపురం మండలం హేమావతి పంచాయితీ కేంద్రంలోని సబ్ పోస్టాఫీసులో జరిగిన సన్మాన సభ కార్యక్రమంలో హిందూ పురం పోస్టల్ ఎస్పీ రెడ్డి బాషా, అసిస్టెంట్ సూపర్డెంట్ మల్లికార్జున,మడకశిర పోస్టల్ ఇన్స్పెక్టర్ జిలాన్ భాష, తపాలా బీమా డెవలప్మెంట్ ఆఫీసర్ నరసింహమూర్తి, సబ్ పోస్టుమాస్టర్లు చౌడన్న, రాజశేఖర్, ఉమేష్ నాయక్, ప్రశంసా పత్రం, అవార్డును ఇద్దరికిఅందజేశారు. మడకశిర డివిజన్ పరిధిలో అమరాపురం పోస్టల్ బీమా పథకాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడంలో మరియు పెద్ద సంఖ్యలో పాలసీలు చేయించడంలో హాలుకూరు మధుసూదన్ తీసుకున్న చొరవను అధికారులు ప్రత్యేకంగా ప్రశంసించారు . ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్యులకు పోస్టల్ బీమా ప్రయోజనాలను అందించడమే, లక్ష్యాలను అధిగమించడంలో ముందంజలో ఉన్నామని ఎస్పీ రెడ్డి, బాషా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది గ్రామీణ తపాలా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణలో పాల్గొన్న చెరువు సంఘం అధ్యక్ష ,ఉపాధ్యక్షులు



శిక్షణ తరగతుల్లో పాల్గొన్న దృశ్యం

**అమరాపురం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

అమరాపురం మండలంలోని చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి అచ్చం నాయుడు, నిమ్మల రామానాయుడు, పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ రావు తదితరుల ఆధ్వర్యంలో జల వనరుల శాఖ అధికారుల సమక్షంలో జరిగిన మనం జలం మన బలం సాగునీటి సంఘాల పాత్ర అనే కార్యక్రమంలో గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరావతిలో జరిగిన ఈ కార్యక్రమం నందు అమరాపురం మండలం ఇరిగేషన్ ఏఈ భార్గవ్ మరియు అమరాపురం మండలానికి చెందిన సాగునీటి సంఘం అధ్యక్షులు వలస తిప్పేస్వామి,ఉపాధ్యక్షుడు విద్యాసాగర్, శివరం ఆయకట్టు సంఘం అధ్యక్షుడు ఈరమల్లప్ప, హేమావతి చెరువు సంఘం అధ్యక్షుడు నరసింహమూర్తి,ఉదుగూరు ఆయకట్టు సంఘం అధ్యక్షుడు శివమూర్తి, మెంబర్ మూర్కణ్ణప్ప, అమరాపురం వీరక్యాతరాయప్ప, తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ కార్యదర్శుల కృషి వల్లనే ఉత్తమ అవార్డు

**-డిప్యూటీ ఎంపీడీవో విజయ్ శేఖర్ నాయుడు**




ఉన్నతాధికారులు చేతులు మీదుగా అవార్డును అందుకుంటున్న దృశ్యం

**తాడిమర్రి ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త)**

ఇంటి పన్ను వసూళ్లలో జిల్లా మొత్తంలో తాడిమర్రి మండలాన్ని రెండవ స్థానంలో నిలిచినందుకు డిప్యూటీ ఎంపీడీవో విజయ శేఖర్ నాయుడుకు ఉత్తమ అవార్డు లభించింది. గురువారం గోరంట్ల మండల కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అడిషనల్ డిప్యూటీ కమిషనర్ సుధాకర్ రావు ఇంటి పన్ను వసూళ్లలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన అధికారులకు అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పంచాయితీ కార్యదర్శుల ద్వారా ఇంటి పన్ను వసూళ్లలో తాడిమర్రి మండలాన్ని రెండవ స్థానంలో నిలిపిన డిప్యూటీ ఎంపీడీవో విజయ్ శేఖర్ నాయుడుకు ఉత్తమ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ శేఖర్ నాయుడు మాట్లాడుతూ ఇంటి పన్ను వసూళ్లలో పంచాయితీ కార్యదర్శుల పాత్ర ఎంతో ఉందని వారి కృషివల్లే తమకు ఉత్తమ అవార్డు లభించిందని అన్నారు. తమకు అవార్డు రావడానికి సహకరించిన పంచాయితీ కార్యదర్శులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**అనాధలుగా మిగిలిన పిల్లలు**



లక్ష్మమ్మ (ఫైల్‌ఫోటో)

**గుడిబండ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ముదిగుబ్బ గ్రామానికి చెందిన గొల్ల లక్ష్మమ్మ అనే మహిళ రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మదిగుబ్బ గ్రామానికి చెందిన గొల్ల లక్ష్మమ్మ గురు వారం తెల్లవారుజామున చింతపండును హిందూ పురం మార్కెట్ కు తరలించేందుకు ఆటోలో వేసి అదే ఆటోలో లక్ష్మమ్మ కూర్చుని హిందూపురం కు బయలు దేరింది. ఈ క్రమంలో గురువారం తెల్లవారుజామున పరిగి చెరువు సమీపంలో ఆటోలో వెళుతుండగా ప్రమాదవ శాత్తు కాలుజారి కిందపడి తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఈమె భర్త రాజగోపాల్ గత పది సంవత్సరాల క్రితం విద్యుత్ ఘాతంతో మృతి చెందడం జరిగింది. లక్ష్మమ్మ,రాజగోపాల్ దంప తులకు ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నట్లు సమాచారం. తల్లి దండ్రులు ఇద్దరు వివిధ ప్రమాదాల్లోమృతి చెందడంతో నలుగురు పిల్లలు అనాధలయ్యారు. దీంతో గ్రామంలో విషాద ఛాయాలు అలుముకున్నాయి. గ్రామంలో భార్యాభర్తలు ఇద్దరు అకాల మృతి చెందడంతో గ్రామంలో అందరూ దీనిపైన చర్చించుకుంటూ విచారం వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రులు ఇద్దరు మృతి చెందడంతో అనాధలుగా మిగిలిన ఆ పిల్లలను ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కంబదూరు సిడిపిఓగా భారతి

**కంబదూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**



భారతి

కంబదూరు ఐసీడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓగా భారతి గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ సిడిపిఓగా పని చేసిన పద్మావతి పదవీ విరమణ పొందారు. ప్రస్తుతం శెట్టూరు పరిధిలో సూపర్వైజర్ గా పనిచేస్తున్న భారతిని జిల్లా స్థాయి అధికారులు సిడిపిఓగా నియమించారు. ఈ మేరకు సిడిపిఓగా కంబదూరు ఐసీడిఎస్ కార్యాలయంలో ఆమె అదనపు బాధ్యతలు చేపట్టారు. నూతన సిడిపిఓ మాట్లాడుతూ ఇకపై శెట్టూరు పరిధిలోని విధులతో పాటు కంబదూరు ప్రాజెక్ట్ సిడిపిఓ గా అంగన్వాడీలా అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లాలో పశు ఔషధి కేంద్రాల ఏర్పాటుకు తొలి సాంకేతిక కమిటీ సమావేశం





సమావేశమైన పశువు ఔషధీ కేంద్రాల సాంకేతిక కమిటీ

**శ్రీసత్యసాయి జిల్లా వైద్యము ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

జిల్లాలో పశు ఔషధి కేంద్రాల ఏర్పాటు అంశంపై జిల్లా స్థాయి తొలి సాంకేతిక కమిటీ సమావేశం గురువారం సత్యసాయి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించబడింది. సమావేశంలో భారత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో పశు ఔషధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ సూచించారు. రైతులు, పశుపోషకులకు నాణ్యమైన పశు ఔషధాలు సకాలంలో అందుబాటులో ఉండేలా ఈ కేంద్రాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. జిల్లాలోని స్థానిక పరిస్థితులు, పశువుల్లో వ్యాధుల ప్రబలత, పశుసంపద అవసరాలను పరిగణనలోకి తీసుకుని జిల్లాకు అనుగుణంగా అవసరమైన ఔషధాల జాబితాను సిద్ధం చేయడానికి వెటర్నరీ వైద్యులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జాతీయ పశు వ్యాధుల నియంత్రణ పథకం కింద పశు ఔషధి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా నాణ్యమైన జెనరిక్ పశు ఔషధాలు తక్కువ ధరలకు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధక అధికారి, జిల్లా సహకార అధికారి, ఔషధ నియంత్రణ శాఖ సహాయ సంచాలకులు, గ్రామ, వార్డు సచివాలయాల (జీఎస్‌డబ్ల్యూఎస్) నోడల్ అధికారి సహా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## దామోదర్ సంజీవయ్య కాంస్య విగ్రహప్రతిష్టకు తరలిరండి

**ఏపీ మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు జూటూరుమహేంద్ర**



కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**ధర్మవరంటౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతావార్త**

మడకశిర పట్టణంలో ఈనెల 14న తలపెట్టిన మొట్టమొదటి ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య కాంస్యవిగ్రహ ప్రతిష్టకు తరలిరావాలని మాలకులస్థులకు ఏపీ మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు జూటూరుమహేంద్ర పిలుపు నిచ్చారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని గుట్టకిందపల్లిలో విగ్రహప్రతిష్టకు తరలిరావాలని మాలకులస్థులకు కరపత్రాలను పంపిణీ చేస్తూ ఆహ్వానించారు. మాలజాతి ఐక్యత కోసం తాము కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటామని మాలకులస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల మాలమహానాడు జిల్లా అధ్యక్షులు సుగుమంచి శ్రీనివాసులు, ప్రధానకార్యదర్శి ఉరుముల రాము, రాప్తాడు నియోజకవర్గ అధ్యక్షులు విజయ్ కుమార్,నాయకులు మేడం నారాయణస్వామి, ప్రసాద్, రామ్మోహన్, పరశురాముడు, బాలు, మద్దిల గంగాధర్, ఆదిశేషు, సోము, కేశమ్మ, ముసలక్క పాల్గొన్నారు.

## రామగిరి తహశీల్దారుగా చెన్నకేశవనాయుడు




నూతన తహశీల్దారుకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

**రామగిరి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

రామగిరి మండల తహశీల్దార్‌గా చెన్నకేశవనాయుడు గురువారం బాధ్యతలు చేపట్టారు. దాదాపు రెండు నెలలుగా తహశీల్దార్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా వారం రోజుల క్రితం జరిగిన బదిలీల్లో ఈయనను రామగిరి తహశీల్దార్‌గా బదిలీ చేశారు. ఈయన ధర్మవరం సివిల్‌సప్లై శాఖలో డిప్యూటీ తహశీల్దార్‌గా పని చేస్తుండగా ఈయనకు పూర్తిగా ఎఫ్ఏసి తహశీల్దార్‌గా నియమించారు. దీంతో సిఎస్‌డిటి శంకర్, ఆర్ఐ పురుషోత్తం, విఆర్ఓలు, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన విఆర్ఓ, కారార్యలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. అనంతరం ఆయన రీ సర్వే జరుగుతున్న రామగిరి, కానుగులకుంట గ్రామాలలో పర్యటించారు.

## సజావుగా బార్ల మద్యం పాలసీ లాటరీ ప్రక్రియ

**పుట్టపర్తి (కలెక్టరేట్), ఫిబ్రవరి 05, ప్రభాతవార్త**



లాటరీ పద్ధతి ద్వారా గుత్తే దారులను ఎంపిక చేస్తున్న దృశ్యం

జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారులు , బార్ లైసెన్స్ దరఖాస్తుదార్ల సమక్షంలో కలెక్టర్ కార్యాలయం లో లాటరీ ప్రక్రియ నిర్వహించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలో ప్రకటించిన రెండు బార్లకు గాను ఒక బార్ కి 04 దరఖాస్తు చేసుకోగా దరఖాస్తుదారుల ఎదుట లాటరీ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారులు, బార్ లైసెన్స్ దరఖాస్తుదార్ల సమక్షంలో కలెక్టర్ కార్యాలయం లో లాటరీ ప్రక్రియ నిర్వహించారు. ఈ లాటరీ లో డోలా రాజారెడ్డి సక్సెస్ ఫుల్ దరఖాస్తు దారుడు కాగా, రిజర్వ్ దరఖాస్తుదారుడు గా లక్ష్మీ నారాయణ గా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్ గోవింద నాయక్, అసిస్టెంట్ ఎక్సైజ్ ఆఫీసర్ బి. నరసింహులు, ఎక్సైజ్ స్టేషన్ హౌస్ అధికారులు, సిబ్బంది, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరసిద్ధి వినాయక ఆలయానికి టీడీపీనాయకుడి రూ.50విరాళం



ఆలయానికి విరాళం అందజేస్తున్న టీడీపీ నాయకులు సంధారాఘవ

**ధర్మవరంటౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

పట్టణంలోని రాజేంద్రనగర్ లో నూతనంగా నిర్మిస్తున్న వరాల వరసిద్ది

## పిఆర్‌సి కమిటీ నియామకం,ఐఆర్ 29 ఇవ్వాలి

**- మంత్రి సబితమ్మ కి యూటీఎఫ్ జిల్లా శాఖ వినతి**



మంత్రి సబితకు వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

**పెనుకొండ ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త)**

12వ పి.ఆర్.సి కమిటీ చైర్మన్ ను వెంటనే నియమించాలని ఒకవేళ 12వ పిఆర్సి కమిటీ చైర్మన్ నియామకం ఆలస్యం అయితే వెంటనే 29 (ఐ ఆర్) మధ్యంతర భృతి ఆర్థిక అంశాల మీద యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయ చంద్రారెడ్డి,సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి రమావత్ రామకృష్ణ నాయక్ ,యుటిఎఫ్ నాయకత్వం ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ వెనుకబడిన తరగతుల జవ్లీశాఖ మంత్రికి గురువారం విన్నవించడం జరిగింది. వచ్చే బడ్జెట్లో ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థిక సమస్యల పరిష్కారం కొరకు నిధులు కేటాయించాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మారితే మా కష్టాలు తొలగుతాయని ఆశించినప్పటికీ గత 2 సం లుగా ఎక్కడ వేసిన గొంగళి అనేలా సమస్యలు అక్కడే ఉన్నది. అడపాదడపా కొన్ని బకాయిలు చెల్లించడం తప్ప మా సమస్యలు తీరలేదన్నారు. మా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయాలు తీసుకొనకపోతే ఫిబ్రవరి 17వ తేదీన వేలాదిమంది ఉద్యోగ, ఉపాధ్యాయులతో "ఛలో విజయవాడ" కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమావత్ రామకృష్ణ నాయక్, సీనియర్ నాయకులు సుధాకర్, నారాయణ స్వామి, జిల్లా ఉపాధ్యక్షురాలు గౌరమ్మ, జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్ ,మహిళా నాయకురాలు రాధ, మనీ, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవీంద్రనాథ్ ,పెద్దిరాజు, రామగిరి మండలం నాయకులు శివయ్య, గోపాల్ రెడ్డి, ఆది దినేష్ జైన్, ఎంకే నభి , ప్రభాకర్, కాశి, చిన్న వెంకటేష్, ఓబులేష్, శ్రీనివాస్ వర్మ, నరేష్ ,ఉపేంద్ర, కలందర్, రమేష్, గోవిందప్ప, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి రూ.10వేలు విరాళం అందించిన టిడిపి నాయకుడు



హెచ్ఎం కు రూ. 10 వేలు విరాళం అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం రాచనపల్లి పంచాయతీ సిండికేట్ నగర్ లో గల ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి రూ. 10 వేలు విరాళమును స్థానిక టిడిపి నాయకుడు బెస్త తుపాకుల శంకరయ్య పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రామాంజనేయులుతో కలిసి పాఠశాల హెచ్ఎం కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో పాఠశాలలో జరిగిన ప్రభుత్వ పేరెంట్స్ మీటింగ్ లో పాఠశాల అభివృద్ధికి స్థానికంగా ఉండే నాయకులు విరాళాలు అందించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు ఇవ్వడంతో ఎమ్మెల్యే పిలుపుమేరకు తన వంతు సహాయంగా పదివేల రూపాయలను పాఠశాల అభివృద్ధికి అందించడం జరిగిందన్నారు.

## ఏఈ వో సంఘం డైరీ ఆవిష్కరణ

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త**






డైరీ ఆవిష్కరిస్తున్న దృశ్యం

వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం డైరీని జిల్లా వ్యవసాయ అధికారి ముదిగల్లు రవి స్థానిక జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కొత్త టెక్నాలజీని వ్యవసాయంలో రైతు స్థాయి వరకు తీసుకువెళ్లి విస్తరించడంలో వ్యవసాయ విస్తరణ అధికారుల పాత్ర వెల్లలేనిదని అలాగే మండల వ్యవసాయ అధికారులకు మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు మధ్య వారధిగా పనిచేస్తూ వ్యవసాయ శాఖకు మంచి పేరుప్రఖ్యాతులుతీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ కోశాధికారి శ్వేత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బాలాజీనాయక్,భాగ్యశ్రీ,శైలజ, దిలీప్, గంగులప్ప సుజిత, అలేఖ్య, రంజిత,రామన్న, భరత్ ,పవన్ కుమార్, భాగ్యశ్రీ,ఈశ్వర్ రెడ్డి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు

## రైతుల క్రియేట్ చేసే యూనిక్ ఐడిని త్వరగా పూర్తి చేయాలి

**ఏవోల సమావేశంలో ఏడీఏ జీఎం అల్తాఫ్ అలీఖాన్**



ఏఓలతో సమావేశం నిర్వహిస్తున్న ఏ డి ఏ జీఎం అల్తాఫ్ అలీ ఖాన్

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

అనంత డివిజన్ పరిధిలోని రైతులందరికీ క్రియేట్ చేసే యూనిట్ ఐడీలను త్వరగా పూర్తి చేసి వారందరికీ అందించాలని ఏడీఏ జీఎం అల్తాఫ్ అలీఖాన్ ఏవోలకు తెలియజేశారు. అనంతపురం డివిజన్ పరిధిలోని మండల వ్యవసాయ అధికారుల తో సమావేశం ను ఏడిఏ జిఎం అల్తాఫ్ అలీఖాన్ గురువారం ఆయనచాంబర్,లోనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ లో పంట నమోదు కార్యక్రమాన్ని నిర్ణీత సమయంలో పూర్తి చేస్తున్నారు. రైతుల కు యాప్ ఇన్స్టాల్ చేయడం త్వరగా పూర్తి చేయాలని అదేవిధంగా ప్రతి రైతుకు యూనిక్ ఐడీ క్రియేట్ చేసి ఇవ్వడాని త్వరితగతిన పూర్తి చేయాలని,పోలలను సందర్శించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని, అదే విదంగా పీ ఎం ఏ యాప్ లో హాజరు నమోదు చేయాలని, కేటాయింపులు లక్ష్యాలను పూర్తి చేయాలని ఏ ఓ లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని ఏవోలు వెంకట్ కుమార్,శ్యామ్ సుందర్ రెడ్డి, కృష్ణ చైతన్య, విజయజ్యోత్ కుమార్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక ఆలయానికి టీడీపీ నాయకుడు విరాళం అందజేశారు. గురువారం చేనేత ప్రముఖులు, టీడీపీనాయకులు సంధారాఘవ, సంధారవీంద్రల చేతులమీదుగా ఆలయ కమిటి సభ్యులకు రూ.50వేలు విరాళం అందజేశారు. సంధారాఘవ పట్టణంలో ఆలయాలకు గానీ ఎవరైనా ఆపదలో ఉన్నవారికి, ఎవరైన చనిపోతే వారి అంతక్రియల కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న మృతుల కుటుంబ సభ్యులకు వెంటనే స్పందించి ఆర్థికసాయం చేస్తుండటంపట్ల పలువురు స్థానికులు అభినందనలు తెలుపుతున్నారు.

03ATP05_03ATP05.qxd 05-02-2026 PM 10:54 Page 1



## ఇళ్ల పట్టాల మంజూరు ప్రక్రియ పూర్తి చేయండి

### - జిల్లా కలెక్టర్‌ను కోరిన ఎమ్మార్పిఎస్ నేతలు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పిఎస్ నేతలు

అనంతపురం రూరల్ కురుగుంట గ్రామంలో సర్వే నెంబర్ 41/1లో 171 మంది యంఆర్‌పియస్ కార్యకర్తలకు 2010లో ప్రభుత్వం వారు పట్టాలిచ్చారు. 29-10-2025న లే అవుట్ వేసి, కొలతలు వేయించి వారి పట్టా స్థలాలు వారికి ఇవ్వాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ ఆర్‌డిఓకి చెప్పారు. అయితే జిల్లా కలెక్టర్‌కి ఒక మాట చెప్పి పని మొదలు పెడతామని ఆర్‌డిఓకి చెప్పినందున వెయిట్ చేస్తున్నామని కావున తమకు విచ్చేనందుకు ప్రభుత్వం వారు పట్టాలిచ్చిన 171 మందికి కొలతలు వేయించి త్వరగా మా పని పూర్తి చేసి మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని బిసిఆర్.దాస్ కలెక్టర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు.

## స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్

అనంతపురం, జనవరి 5 ప్రభాతవార్త బ్యూరో



బాధ్యతలు చేపట్టిన డాక్టర్ డి.మల్లేశ్వరికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

ఇటీవల అనంతపురం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, సూపరింటెం డెంట్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ డి.మల్లేశ్వరిని జిల్లా పెన్షనర్స్ అసో సియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పెద్దనగౌడ్ శీలా జయరామప్పతో పాటు ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రభాకర్, సంయుక్త కార్యదర్శి క్రిస్టప్ప, కార్య నిర్వాహక సభ్యులు సత్యనారాయణ బృందం గౌరవ సూచకంగా కలిశారు. ఈ సందర్భంగా... అనంతపురం జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ రూపొందించిన ..' 'అనంత పెన్షనర్స్ డైరీ కమ్ హ్యాండ్ బుక్ 2026.. ను అందజేస్తూ... జిల్లాలోని పెన్షనర్లకు సంబందించిన మెడికల్ రియింబుర్స్ మెంట్ క్లెయిమ్స్ ను ఎప్పటికప్పుడు త్వరిత గతిన పరిశీలించి మంజూరు చేయాల్సిందిగా కోరారు.

## రెండు రోజుల్లోల కల్వర్టు సమస్యను పరిష్కరిస్తాం

### - పంచాయితీ రాజ్ డిఈ కృష్ణజ్యోతి

శింగనమల, జనవరి 5 ప్రభాతవార్త



కల్వర్టును పరిశీలిస్తున్న పంచాయితీరాజ్ డిఈ కృష్ణజ్యోతి

మండల పరిధిలోని కల్లుమడి నుంచి గుమ్మేపల్లి గ్రామానికి వచ్చే పంచా యితీ రాజ్ రోడ్డు కల్లుమడి గ్రామం వద్ద కల్వర్టు కూలిపోవ దంతో గుమ్మేపల్లి, కల్లుమడి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలిసి పంచాయితీరాజ్ ఛాంబర్ కార్యని ర్వహఖ కార్యదర్శి దేగల కృష్ణ మూర్తి కల్వర్టు సమస్యను ఎంపిడిఓ భాస్కర్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి తెలపడంతో వెంటనే వారు పంచాయితీ రాజ్ డిఈ కృష్ణజ్యోతిని గురువారం కల్వర్టు దెబ్బతిన్న ప్రాంతానికి పంపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ.. 10వ ఆర్థిక సంఘం నిధుల కింద రెండు రోజుల్లో మరమ్మ త్తులు చేసి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఆమె వెంట పంచాయితీ కార్యదర్శి నీలావతి, కల్లుమరి కొండయ్య, దేగల శ్రీనివాసులు, భాస్కర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, రైతులు, గ్రామస్తులు ఉన్నారు.

## మండల స్థాయిలో ఉమ్మడి వనరుల అభివృద్ధి కృషి చేస్తాం - ఎంపిడిఓ భాస్కర్



మాట్లాడుతున్న ఎంపిడిఓ భాస్కర్



హాజరైన ఉపాధిహామీ సిబ్బంది

శింగనమల, జనవరి 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం ఫౌండేషన్ ఫర్ ఎకలాజికల్ సెక్యూరిటీ సంస్థ ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఉమ్మడి వనరులలు అభివృద్ధి సమితి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఓ భాస్కర్, ఏపిఓ భాగ్యలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉమ్మడి వనరులు, ఆస్తుల పరిచయం, వాటి ప్రస్తుత పరిస్థితి, వాటిని చట్టబద్దంగా ఎలా కాపాడుకోవడం, వాటి పునరుద్దరణ గురించి గ్రామ వ్యవస్థల బలోపేతం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫర్ ఎకలాజికల్ సెక్యూరిటీ సంస్థ నుంచి క్లస్టర్ కోఆర్డినేటర్ శాంతి, హనుమంతులు, ఈసి దామోదర్ హాజరయ్యారు. వారితోపాటు మండల పరిధిలో పని చేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరయ్యారు.

## యస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో వన్ డే హెల్త్ అండ్ వెల్నెస్ ప్రోగ్రాం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త




సన్మానిస్తున్న దృశ్యం

స్థానిక యస్వీ డిగ్రీ,పిజి కళాశాలలో హెల్త్ అండ్ వెల్నెస్ ప్రోగ్రాం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి హాజరై మాట్లాడుతూ.. మంచి ఆరోగ్యం ఉంటేనే వ్యక్తి తన రోజువారీ పనులను సమర్థవంతంగా నిర్వహిం చగలుగుతాడనిఅలాగే సమాజ అభివృ ద్ధికి కూడా ఆరోగ్యవం తమైన వ్యక్తులు అవసరం. అలాగే విద్యార్థులు చిన్న వయసు నుంచే మంచి ఆరోగ్య అలవాట్లు అలవర్చుకోవాలని, ఒత్తిడిని నియంత్రించుకోవడం ద్వారా మెరుగైన జీవన నాణ్యత సాధించవచ్చని ఆయ న సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనటువంటి జయప్రకాశ్ నంబారు హై పెర్ఫార్మన్స్ వెల్ బీయింగ్ కోచ్ ఆక్సిస్బర్స్ ఫెసిలి టేటర్ మాట్లాడుతూ.. నేటి మారుతున్న జీవనశైలిలో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక మరియు భావోద్వేగ శ్రేయస్సును కూడా సమానంగా కాపా డుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి .ప్రసాద్, ఏవో శ్రీనాథ్, ఎన్ఎస్ఎస్ పిఓలు జి.ఆనంద్ బాబు టి.సుదర్శన్ రెడ్డి, అధ్యాపకులు జి.రాకేష్, లక్ష్మీరంగమ్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుల రక్షణ గురించి జిల్లా విద్యా శాఖ అధికారిని వినతి పత్రం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



డిఇఓకి వినతిపత్రం అందజేస్తున్న ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు

గత శనివారం అనగా 03 -01-2026న అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలోని కాంతి కిరణ్ ప్రైవేట్ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థినిని మందలించిన ఉపాధ్యాయిని పై సదరు విద్యార్థిని తల్లిదండ్రులు దాడి జరిపి చేయి చేసుకోవడం దురదృష్టక రం. ప్రైవేట్ ఉపాధ్యాయుల పైన, పాఠశాలల పైన ఇలాంటి దాడులను ఖండిస్తూ ర్యాలీ కూడా నిర్వహించారు. ఈ ర్యాలీకి అన్ని ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించడం జరిగింది. సత్వరమే మీ స్పందనను తెలిపి మా ఉనికిని కాపాడమని జిల్లా విద్యా అధికారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అపుస్మా స్టేట్ కోఆర్డినేటర్ కుసుమ పుల్లారెడ్డి, హానరబుల్ ప్రెసిడెంట్ నాయుడు, జిల్లా ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ రవిశంకర్ ప్రసాద్, జిల్లా ట్రెజరర్ శ్రీనాథ్, స్టేట్ కన్వీనర్ నాగరాజు, మధుసూదన్ రెడ్డి, శశిభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురంలో క్రికెట్ టర్ఫ్ ప్రారంభం

అనంతపురం, జనవరి 5 ప్రభాతవార్త బ్యూరో



షకిల్ షఫిని సన్మానిస్తున్న దృశ్యం



క్రికెట్ టర్ఫ్‌ను ప్రారంభిస్తున్న రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు షకీల్ షఫీ

అనంతపురం పట్టణ యువతకు క్రీడల పట్ల ఉన్న ఆసక్తిని ప్రోత్సహించే దిశలో భాగంగా హౌసింగ్ బోర్డ్ ప్రాంతంలోని వక్ఫ్ బోర్డు స్థలములో నూతనంగా క్రికెట్ టర్ఫ్ అకాడమిను గురువారం రాష్ట్ర ముతవల్లిల సం ఘం అధ్యక్షులు షకీల్ షఫీ ఘనంగా ప్రారంభించారు. స్థానిక నాయకులు మిత్రుడు మాసూం బాబా ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన షకీల్ షఫీ రిబ్బన్ కట్ చేసి టర్ఫ్‌ను ప్రారంభిం చారు. అనంతరం ఆయన స్వయంగా బ్యాట్ పట్టి కొద్దిసేపు క్రికెట్ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్ర వక్ఫ్ చైర్మన్ శ్రీ అబ్దుల్ అజీజ్ గారి అధ్యక్షతన నెల్లూరులో ఏర్పాటు చేసిన అబ్దుల్ కలామ్ ఆజాద్ స్ఫూర్తి తో ప్రాజెక్టు తరువాత అనంతలో వక్ఫ్ స్థలములో క్రీడారంగ ంలో అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో క్రికెటర్ఫ్ ఏర్పాటు చేయడమైనది. మాసూం బాబా మాట్లాడుతూ.. స్థానిక క్రికెట్ ప్రేమికుల కోరిక మేరకు, అనంతపురంలో ప్రొఫెషనల్ బౌలింగ్ యంత్రాలతో కూడిన నాణ్యమైన సౌకర్యాలతో ఈ టర్ఫ్‌ను అకాడమీను సిద్ధం చేశామని, దీనిని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవా లని కోరారు. తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన షకీల్ షఫీ గారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, క్రీడాకారులు మరియు పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## సర్వేలో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ మినహించాలి

### - సిపిఎస్‌ను రద్దు చేయాలి - అఖిల భారత జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్

అనంతపురం న్యూటౌన్, జనవరి 5 ప్రభాతవార్త



నిరసన వ్యక్తం చేస్తున్న అఖిల భారత జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్

జాతీయ స్థాయిలో ఏడు ప్రధాన ఉపాధ్యాయ సంఘాలు అఖిల భారత జాయింట్ యాక్షన్ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధర్వర్యంలో ఫిబ్రవరి 5న ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికై చలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మార్చ్ టు పార్లమెంట్ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి రామాంజనేయులు మాట్లాడుతూ.. 2010 కంటే ముందు నియామకం పొందిన దేశంలో 30 లక్షల మంది ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష మినహాయింపు ఇవ్వాలని కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పలు ఉపాధ్యాయ సంఘాలు ఇప్పటికే సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేశాయన్నారు. కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలి, లేదా పార్లమెంట్‌లో చట్టం వేయాలన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాత పెన్షన్ అమలు చేయాలని, కొన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రతిపాదించిన జిపిఎస్, యుపిఎస్ వంటి పెన్షన్లను ఉద్యోగ ఉపాధ్యాయులను ఇప్పటికే తిరస్కరించా రనీ, పాత పెన్షన్ అమలు చేయడం తప్ప ఏ ఇతర ప్రత్యామ్యాన్ని కోరుకో వడం లేదన్నారు. కార్యక్రమానికి అనంతపురం జిల్లా నుండి ఎస్టియు కృష్ణ మూర్త రా జిల్లా అసోసియేట్ అధ్యక్షులు సుధాకర్, అనంత పూర్ జిల్లా ఎస్టియు నాయకులు చెన్నారాయప్ప, రవన్న, తిప్పేస్వామి, రాధాకృష్ణం రాజు, సుబ్బరామప్ప, శివలింగప్ప, మంజునాథ్, రామాంజనే యులు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం చట్టాన్ని కొనసాగించాలి

### - సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి డి.చిన్నప్ప యాదవ్

శింగనమల, జనవరి 5 ప్రభాతవార్త



ఉపాధిహామీ సిబ్బందితో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

కేంద్రం 90 శాతం నిధులు, రాష్ట్రం 10 శాతం నిధులతో కొనసాగుతున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం చట్టాన్ని యదావిధిగా కొనసాగించాలని సిపిఐ శింగనమల నియోజకవర్గ సహాయ కార్యదర్శి డి.చిన్నప్ప యాదవ్ పేర్కొన్నారు. గురువారం భారతకమ్యునిస్టు పార్టీ ఏపి వ్యవసాయ కార్మిక సంఘం, ఏపి మహిళా సమాఖ్య పిలుపు మేరకు ఈ నెల 1వ తేది నుంచి 8వ తేది వరకు ప్రజా ఆందోళన కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని సలకం చెరువు గ్రామం పరిధిలోని ఉపాధిహామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ పథకంపై కేంద్ర ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ ఈ నెల 9వ తేదిన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అందులో భాగంగా మండల కేంద్రంలోని ఏపిఓ కార్యాలయం ముందు నిర్వహించనున్న ధర్నా కార్యక్రమానికి కూలీలు పెద్ద ఎత్తున తరలివచ్చి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని రక్షిం చుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్, సహాయ కార్యదర్శి చేనేత మధు, వ్యవసాయ కార్మిక సంఘం మం డల అధ్యక్షులు ఓబుళపతి, కార్యదర్శి మునిస్వామి, భయన్న, కోనప్ప, రూప్లా నాయక్, నాగలింగం, పాపన్న, లక్ష్మిదేవి, నల్లమ్మ, రాజమ్మ, కుళ్లాయప్ప తదితరు లు పాల్గొన్నారు.

## శింగనమల సిహెచ్‌సిలో 50వేలు ఖరీదైన టెనెక్టోప్లాసో

### - గుండెపోటు అత్యవసర చికిత్స సదుపాయం - మెడికల్ ఆఫీసర్ డా.రోహినాథ్

శింగనమల, జనవరి 5 ప్రభాతవార్త



మాట్లాడుతున్న మెడికల్ ఆఫీసర్ డా.రోహినాథ్

మండల కేంద్రంలోని కమ్యునిటీ హెల్త్ సెంటర్‌లో 50వేల నుంచి 70వేల వరకు ఖరీదైన టెనెక్టోప్లాసో ప్రజలకు ఉచితంగా అందుబాటులో ఉన్నట్లు మెడికల్ ఆఫీసర్ డా.రోహినాథ్ తెలిపారు. గురువారం ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు కమ్యునిటీ హెల్త్ సెంటర్‌లో గుండెపోటుకు అవసరమైన చికిత్స సదుపాయాలను మరింత బలోపేతం చేసినట్లు ఆయన తెలిపారు. గుండపోటు సమయంలో గోల్డెన్ అవర్ సమయంలో మొదటి గంటలో ప్రాణాలను కాపాడే టెనెక్టోప్లాసో-40ఎంజి ఇంజెక్షన్ వేసిన తర్వాత ఐదు గంటల వరకు ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చని, ఆ తర్వాత అందుబా టులో ఉన్న జిల్లా కేంద్రంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి వెళ్లి ప్రాణాపా యం నుంచి రక్షించవచ్చు. చాతి నొప్పి ఎడమచేతికి మెడకు వ్యాపించే నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అధిక చెమటలు, వాంతులు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి రావాలని ఆయన సూచించారు. ప్రారంభం గంటలో చికిత్స అందితే ప్రాణాపాయం ఘనీయంగా తగ్గుతుం దన్నారు. శింగన మల సిహెచ్‌సిలో 24 గంటలు అత్యవసర సేవలు అందుబాటులో ఉన్నాయ న్నారు. అంతేకాకుండా పూర్తి ప్యానల్ రక్త పరీక్షలు ఆసుపత్రిలో నిర్వహిస్తున్నట్లు ఈ పరీక్షలు బయట చేయించుకోవాలంటే 3 నుంచి 4వేలు ఖర్చు అవుతా యని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పత్రికా సమావేశంలో డాక్టర్ లక్ష్మిపతి, డా.శివకుమార్, డా.పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు ఇచ్చిన హామీ ఏమైంది ?

అనంతపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త బ్యూరో




డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ లక్ష్మినరసయ్యకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నీలకంఠాపురం శ్రీరామ్ రెడ్డి తాగునీటి పథక కార్మికులకు ఆరు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ లక్ష్మినరసయ్యకి వినతిపత్రం సమర్పించామని సిఐటియు నాయకులు తెలిపారు. ఆరు నెలలుగా వేతనాలు నిలిపివేయడం, పిఎఫ్-ఈఎస్ఐ చెల్లించకపోవడం, కార్మిక చట్టాలను బహిరంగంగా ఉల్లంఘించడం పై తక్షణ విచారణ జరిపి బకాయిలు వెంటనే చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ..ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వక పోవడం, కార్మికుల చేత వ్యక్తిగత బాండ్లు రాయించుకోవడం నేరం కాదా..? అని ప్రశ్నించారు. ఇది స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియదా..? తెలిసి కూడా ఎందుకు మౌనం వహిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్మికుల చెమటతో నడుస్తున్న ప్రజా తాగునీటి పథకంలోనే కార్మికులకు న్యాయం లేకపోవడం పాలకుల వైఫల్యమని విమర్శించారు. గత ఎన్నికల సందర్భంగా ప్రస్తుత రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు గారు, ఇదే కార్మికుల ఆందోళనలకు మద్దతు తెలుపుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయో చెప్పాలని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పడం రాజకీయ ద్వంద్వ వైఖరి కాదా అని నిలదీశారు. వెంటనే బకాయి వేతనాలు, పి ఎఫ్, ఈఎస్ఐ చెల్లించి, బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శులు రాము, అశోక్ పాల్గొన్నారు.

## భవిష్యత్తు తరానికి రైతు బిడ్డ ఆదర్శం

### బంగారు పథకాన్ని సాదించిన రైతు బిడ్డ నందినేని సాయిహారిణి

బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



పురస్కారాన్ని అందుకుంటున్న దృశ్యం

అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం బుక్కరాయసముద్రం గ్రామంలోని వ్యవసాయ కుటుం బంలో జన్మించిన నందినేని సాయిహారిణి భవిష్యత్తు తరానికి ఆదర్శంగా నిలుస్తోంది,ప్రస్థుతం ఈ పోటీ ప్రపం చంలో నంద్యాల జిల్లాలోని మహానంది మండలం మహానందిఫారంలో ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ కళాశాలలో 2019-23లో ఏజీ బీఎస్సీ పూర్తిచేసిన నందినేని సాయిహారిణి కళాశాల స్థాయిలో ప్రతి ఏటా అంద జేసే బంగారు పథకాలకు ఎంపికై గత నెల జనవరి 26న గణతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరిం చుకుని జరిగిన 57వ కాన్వకేషన్ ఆఫ్ ఆచార్య ఎన్.జీ.రంగా వ్యవసాయ కళాశాలలో ఈ పురస్కారాన్ని అందుకోవటం అందుకు నిదర్శనం. ఒకప్పుడు దేశానికి వెన్నుముఖ అని పిలవబడుతున్న రైతు నేటికి అతివృష్టి అనావృష్టితో సాగుచేసిన పంటలు చేతికందక ఆర్థికంగా చతికిల పడుతున్న వ్యవసాయమనే జూదంలో రైతు పోరాడుతూనే ఉన్నాడు,తన పిల్లలను మంచి విద్యాని అభ్య సించాలనే ధృడసం కల్పంతో ఒకవైపు వ్యవసాయం, వ్యాపారా లతో పాటు పిల్లల విద్యాబ్యాసం కోసం అనేక సమస్యలను ఎదుర్కొంటూన్న నందినేని సత్యనారాయణ అలియాస్ (సత్తి) కష్టా న్ని సూసిన నందినేని సాయి హారిణి పట్టుదలతో విద్యనభ్య సించి ఏజీ బీఎస్సీ పూర్తిచేసి బంగారు పథకాన్ని సాదించి ఆయన కష్టానికి తగిన ఫలితా న్నిచ్చి సంతోషాన్ని నింపటం అభి నందించదగ్గ విషయం. ప్రస్తుతం యూపీ ఎస్సీ పరీక్షలకు సన్నద్దమవుతున్నా,నా వంతు దేశ వ్యవస్థను చక్కబెట్టేందుకు కృషిచేస్తా.

## విద్యాశాఖ అధికారులకు వర్క్ షాప్

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



మాట్లాడుతున్న జెడి సుబ్బారావు

రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారము నగర శివారు పంగల్ రోడ్‌లో ఉన్న ఆర్డిటి ఆడిటోరియంలో ఉమ్మడి జిల్లా విద్యాశాఖ అధికారులకు ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. జెడి సుబ్బారావు, జిల్లా విద్యా శాఖ అధికారులు ప్రసా ద్ బాబు, కిష్టప్ప, రాష్ట్ర విద్యాశాఖ కార్యాల యం పర్యవేక్షకులు రాఘవ, హాజరయ్యారు. సర్వీస్ మ్యాటర్, కోర్టు కేసులు, విధి నిర్వహణలో పాటించాల్సిన నిబం ధనలు, తదితర అంశాల పైన ఉదయం నుండి సాయంత్రం వరకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడి లు,ఎంఈఓలు, పర్యవేక్షకులు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, సమగ్ర శిక్ష సెక్టోరియల్స్, అసిస్టెంట్ సెక్టోరియల్స్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సవితమ్మను కలిసిన అనంతపురం పార్లమెంటు సాధికారత అధ్యక్షులు చితంబరి దొర

శింగనమల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండలో గురు వారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మ్మను రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వర్ నాయుడుతో కలిసి అనంతపురం పార్లమెంటు సాధికారత అధ్యక్షులు చితంబరి దొర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాల ఏకరి కులములలో నీ ఇతర ఏడు ఉప కులాలకు ఓబీసీ సర్టిఫికెట్ల మంజూరులో ఎదురవుతున్న సమస్యలపై మంత్రికి వినతి పత్రం ఇచ్చిన చైర్మన్ నాగేశ్వర్ నాయుడు. మంత్రి సవిత సానుకూలంగా స్పందించి నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శింగనమల మాజీ జెడ్పిటిసి శాలిని తదితరులు పాల్గొన్నారు.

## టిఎం రమేష్ హత్యకేసును ఫాస్ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరపాలి

### - విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లోలూరు కుళ్లాయప్ప

శింగనమల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



మాట్లాడుతున్న లోలూరు కుళ్లాయప్ప

కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం బొందిమడుగుల గ్రామానికి చెందిన ఎమ్మార్పిఎస్ నాయకులు టిఎం రమేష్ హత్య కేసును ఫాస్ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరపాలని విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లోలూరు కుళ్లాయప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ టిఎం రమేష్ హత్య ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు వంటిదని ఈ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేసు విచారణలో కాలయాపన లేకుండా ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి విచారణ జరిపించాలన్నారు. ఈ కేసులో సాక్షులకు పూర్తిస్తాయి భద్రత కల్పించాలని, రమేష్ కుటుంబానికి ప్రభుత్వం తరుపున కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియో, కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. బూదేడు రామాంజినేయులు, ఓబుళపతి, కృష్ణ, రమణయ్య, మహేంద్ర, రాజు తదితరులు పాల్గొన్నారు.

## 12వ పిఆర్సిని ప్రకటించి ఐఆర్ 29 ఇవ్వాలని శింగనమల ఎంఎల్ఎకి వినతిపత్రం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



మాట్లాడుతున్న లోలూరు కుళ్లాయప్ప

రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు అన్ని జిల్లాల్లో విజ్ఞాపన పత్రాలు ఇవ్వడంలో భాగంగా గురువారం శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీకి యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప ఆధ్వర్యంలో వినతిపత్రం అందించా రు. ఎమ్మెల్యేకి 12వ పిఆర్‌సి కమిషన్‌ను వెంటనే వేయాలని, ఐఆర్ 29 ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల ఆర్థిక బకాయిలు 30 వేల కోట్లు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప, జిల్లా కార్యదర్శులు సుబ్బారాయుడు చంద్రమోహన్ రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ రమణయ్య, రాష్ట్ర కౌన్సిలర్స్ గోవిందరాజులు, లింగమయ్య ఆడిట్ కమిటీ కన్వీనర్ గంగాధర్,సీనియర్ నాయకులు నాగేంద్ర, సీతారామిరెడ్డి మండల నాయకులు వీరాచారి, దస్తగిరి, వెంకట నాయుడు, పవన్, జాకీర్, రాజశేఖర్, నాగరాజు పాల్గొన్నారు.

## బకాయిలు చెల్లించండి.. లేదంటే ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలాలు కేటాయించండి

### - అసెంబ్లీలో ఉద్యోగుల గళం వినిపించాలని ఎమ్మెల్యేలకు ఏపీజీఈఏ వినతి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన రూ.35 వేల కోట్ల బకాయిలను బడ్జెట్లో నిధులు కేటాయించాలని ఒకవేళ ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా నగదు రూపంలో చెల్లించలేని పక్షంలో, దానికి సరిపడా విలువ చేసే ఇంటి స్థలాలను ఉద్యోగులకు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యో గుల సంఘం నేతలు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో గురువారం అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, తాడిపత్రి ఎమ్మెల్యే అస్మిత రెడ్డి లేబర్ ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకత్వం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సం ఘం నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య లైన 4 పెండింగ్ డీఏలు, ఐఆర్, పీఆర్సీ, సీపీఎస్ రద్దు వంటి అంశాలపై రానున్న బడ్జెట్‌లో నిధులు కేటాయించేలా చూడాలని కోరా రు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ, జిల్లా కార్యదర్శి రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి మహోత్సవ గోడ పోస్టర్లు విడుదల

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

ఈనెల 13, 14, 15,వ తేదీలలో జరిగే సంత శ్రీ సేవాలాల్ మహారాజ్ ఉత్సవాలకు అనంతపురం జిల్లా ఎస్పీ గురువారం గిరిజన సంఘాల నాయకులు ఆధ్వర్యంలో సేవాలాల్ గోడ పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం గిరిజన నాయకులు శివకుమార్ నాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్, గోరంట్ల జడ్పిటిసి పాలే జయరాం నాయక్, వెంకటరమణ నాయక్, జాతీయ ప్రధాన కార్యదర్శి, గిరిజన ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గర్మా మల్లికార్జున నాయక్, సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ లు మాట్లాడుతూ.. ఫిబ్రవరి 15వ తేదీన జరిగే ఉత్సవాలలో చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ ఉత్సవాలకు సెలవు దినంగా ప్రకటించాలని, భక్తులకు మోలిక సౌకర్యాలు కల్పించాలి. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు, ధనుంజయ నాయక్ చిన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన జిల్లా గ్రంధాలయ కార్యదర్శి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎఫ్‌ఎసి

ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి (ఎఫ్ ఎసి)గా బాధ్యతలు చేపట్టిన పి.కమ్మన్న గురువారము జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ను మర్యాదపూర్వ కంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. బాగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## నేడు శింగనమలలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పర్యటన

శింగనమల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం చేయనున్నట్లు టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతినాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని కూటమి నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

## .కల్లూరు పెన్నానది ఒడ్డున వెలిసిన మూడవ ఆదివారం సింగరప్పస్వామి తిరునాలు



శ్రీక్షేత్రపాలకొండ సింగరప్పస్వామి దృశ్యం.

గార్లదిన్నె, ఫిబ్రవరి 05, ప్రభాత వార్త: గార్లదిన్నె మండలంలోని కల్లూరు గ్రామ సమీపంలో పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీక్షేత్రపాలకొండ సింగరప్ప స్వామి ధర్మ పుణ్యక్షేత్రంలో తిరునాల నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త పిల్లల రామకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ ప్రాంతంలో పెన్నానది ఉత్తం-దక్షిణ దిశగా ప్రవహించడం విశేషతగా భావించబడుతోంది. అక్కడ తలంటు స్నానం చేస్తే పుణ్యఫలితం కలుగుతుందనే భక్తుల విశ్వాసం ఉంది. ప్రతి సంవత్సరం మాఘ మాసంలో మూడవ శని, ఆదివారాల్లో పామిడి, గార్లదిన్నె మండలాలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తాదులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకుంటున్నారు.పూర్వం దాదాపు వంద ఎడ్లబండ్లలో భక్తులు తరలివచ్చే వారని, కాలక్రమేణా ప్రస్తుతం ట్రాక్టర్లు, ఆటోలు తదితర వాహనాలలో భక్తులు చేరుకుంటున్నారని తెలిపారు.

# జగన్ హయాంలో రాయలసీమ అభివృద్ధి శూన్యం

## - రాయలసీమకు తాగు, సాగునీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే
## - మీడియా సమావేశం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

జగన్ ప్రభుత్వ హయాంలో రాయలసీమ అభివృద్ధికి ఒక్క నయాపైసా కూడా ఖర్చు పెట్టలేదని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ విమర్శించారు. గురువారం స్థానిక రోడ్లు, భవనాల అతిథి గృహంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాయలసీమకు జగన్ ఏమి అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. ఆయన హయాంలో రాయలసీమ ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి సొంత జిల్లాలోని అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు కొట్టకపోతే అధికారంలో ఉన్నాపట్టించుకున్న పాపన పోలేదని ఆరోపించారు. 18 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో కదిరి నుంచి పులివెందుల నియోజకవర్గానికి కృష్ణా జలాలు ఇచ్చిన ఘనత తమదే అన్నారు. సొంతనియోజకవర్గం పులివెందులలోని పరిసర ప్రాంత చెరువులకు కృష్ణ జలాలు ఎందుకు ఇవ్వలేదని ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాయలసీమకు తాగు, సాగునీరు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదే అన్నారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమలలో లడ్డులో కల్తీ నెయ్యిపాపం మీది కాదా అని ఎమ్మెల్యే కందికుంట జగన్‌ను నిలదీశారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలు పరిష్కరించకుండా పరదాల చాటున పాలన సాగించారని, వరదలు వస్తే హెలీక్యాప్టర్‌లో చక్కర్లు కొట్టారని, మీకు 11 సీట్లకు ప్రజలు పరిమితం చేసినా కూటమి ప్రభుత్వంపై అపద్దాల ప్రచారం చేస్తున్నారన్నారు.

అధికారంలోకి వచ్చేందుకు సొంత బాబాయ్‌ని హత్య చేసి గుండెపోటుగా చిత్రీకరించిన ఘనత మీది అన్నారు. బాబాయ్ హత్యకేసును బాబుపైన నెట్టాలని చూసింది నువ్వే కదా జగన్ అని ప్రశ్నించారు. కదిరి ప్రాంతం నుంచి 40 టీఎంసీల నీటిని డ్రా చేసి కుప్పం వరకు ఇచ్చామని ఇది చరిత్రలో ఒక రికార్డు అన్నారు. సాగు నీటి ప్రాజెక్టుల విషయంలో మాట్లాడే అర్హత జగన్‌కు, ఆ పార్టీ నాయకులు లేదన్నారు. కృష్ణ నదిలో మిగులు జలాలు కోరబోమని వైఎస్ఆర్ బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యూనల్‌కు లేఖరాసి రాయలసీమ రైతుల గొంతు కోస్తే అప్పర్ భద్ర నిర్మిస్తున్న జగన్ పట్టించు కోలేదన్నారు. కృష్ణ జలాల్లో 512 టీఎంసీల నీటిని కేసిఆర్‌తో ఒప్పించి సంతకం చేయించి చంద్రబాబుకు సెక్షన్ 3పై చర్చించేలా జగన్‌రెడ్డి అపెక్స్ కౌన్సిల్‌లో వాదనలు వినిపించకుండా రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేశారన్నారు. నేడు తెలంగాణ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

ప్రభుత్వం నీటి కేటాయింపుపై డిమాండ్ చేస్తుంటే అందుకు నిదర్శన ధోరణే కారణమన్నారు. ఐదేళ్లలో 102 సాగునీటి ప్రాజెక్టులను జగన్‌మోహన్‌రెడ్డి రద్దు చేసి సీమ ప్రాంతాన్ని ఎడారి చేశారని ఎద్దేవా చేశారు. రాయలసీమ ఎత్తిపోతల పథకానికి ఎలాంటి అనుమతులు లేకపోయినా రూ.3,825 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించి రూ.900 కోట్ల మట్టి పనులు చేస్తూనే బిల్లులు స్వాహా చేశారన్నారు. 2020లో ఎన్‌జిటి ఆదేశాలతో పనులు ఆగిపోయాయన్నారు. జగన్ తన ప్రభుత్వ హయాంలో రాయలసీమకు బడ్జెట్‌లో మొత్తం 12లక్షల కోట్లకు కూడా 2వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. 2014-19లో చంద్రబాబు ప్రభుత్వం రూ.12,011 కోట్లు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 19 నెలలో 8వేల కోట్లు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేశారన్నారు. జగన్ అక్రమ ఇసుక దోపిడికి అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 39 మంది ప్రాణాలు కోల్పోతే పట్టించుకున్న పాపన పోలేదన్నారు. గాలేరు నగరి ప్రాజెక్టుకు కీలకమైన గోరుకొల్లు జలాశయం నిర్వాహణ ప్రమాదంలో పడినా ఐదేళ్ల పాలనలో ఒక్కరూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. అవుకు జలాశయం నిర్వహణ గాలికి వదిలేశారని, ప్రాజెక్టు మరమ్మత్తుకు నిధులు ఇవ్వకపోవడంతో తుంగభద్ర డ్యాం 19 క్రెస్‌గేట్లు కొట్టుకుపోయాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో చంద్రబాబు చొరవతో క్రష్‌ప్రోగ్రాం పనులు కేవలం ఐదు రోజుల్లోనే గేట్లు మరమ్మత్తు చేయించిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ పనులు పూర్తి కావడం వల్ల 40 టీఎంసీల నీటిని వృథా కాకుండా కాపాడగలిగామన్నారు. తుంగభద్ర క్రష్ గేట్లు, రిమోట్ కంట్రోల్ సిస్టం పనులు రూ.54.42 కోట్లతో జరుగుతున్నాయన్నారు. భవిష్యత్తులో రాళ్ల సీమను రతనాల సీమగా మార్చడానికి చంద్రబాబు కంకణం కట్టుకున్నారని, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు రాజశేఖర్‌బాబులు పాల్గొన్నారు.

# వినాయక మరియు వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత

పరిగి ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త)

సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామం నందు శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక విగ్రహం మరియు వీరబ్రహ్మే ంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆలయంలో ప్రత్యేకమైన పూజలు నిర్వహించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత, . పెద్ద ఎత్తున పాల్గొన్న పరిగి మండల కూటమి నాయకులు కార్యకర్తలు భక్తులు...



ప్రత్యేక పూజ లో పాల్గొన్న దృశ్యం

# చదువుతో సమాజంలో గౌరవం పెరుగుతుంది : జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్

పుట్టపర్తి (కల్చరల్), ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

చదువు వల్ల ప్రతి వ్యక్తికి సమాజంలో గౌరవం పెరుగుతుందని, జీవనంలో ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు మెరుగవుతాయని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు.గురువారము రాత్రి పుట్టపర్తి లోని ఇంద్రప్రస్తా,గోకులం వీధిలో, నిర్వహిస్తున్న వయోజన విద్యా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.

ఈ సందర్భంగా కేంద్రం నిర్వహణ తీరును పరిశీలించి, అభ్యాసకులతో స్నేహపూర్వకంగా మాట్లాడారు, ప్రతిరోజూ తరగతులకు హాజరై చదువు తోపాటు డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యతను కూడా అవగాహన చేసుకోవాలని, తద్వారా ఎలాంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అలాగే తమ కుటుంబాలలోని పిల్లలకు కూ డా చ దువు ప్రాధాన్యతను తెలియజేస్తూ, కలెక్టర్ అభ్యాసకులకు నోట్‌బ ుక్‌లు, పెన్నులు ఇచ్చి మంచి భవిష్యత్తు కోసం ప్రోత్సహిం చాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో , సత్య సాయి జిల్లా నోడల్ ఆఫీసర్ ఈ. జనార్ధన్ గౌడ్, వయోజన విద్యా సూ ప ర్వైజర్లు, స్వచ్ఛ భారత్ ఎంసీ ఓలు, తదితరులు పాల్గొన్నారు.




వయోజన విద్య కేంద్రంలో అవగాహన కల్పిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

# డిఎస్పీ కార్యాలయంలో వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్

శ్రీ సత్యసాయి జిల్లా, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త ప్రతినిధి

పుట్టపర్తి డిఎస్పి కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ గురువారం సాయంత్రం వార్షిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. నమోదైన కేసుల్లో, పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. పుట్టపర్తి సబ్ డివిజన్ పరిధిలో నేరాలు యొక్క పరిస్థితులపై డిఎస్పి తో ఎస్పీ ఆరాతీశారు. పెండింగ్ కేసులపై దృష్టి సారించాలని, ఎప్పటికప్పుడు కేసులపై సమీక్ష చేయాలన్నారు. సబ్ డివిజన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించడంతోపాటు, డ్రోన్ తో ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. పేకాట, గంజాయి మహిళా నేరాలు కట్టడి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సబ్ డివిజన్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలన్నారు. నేరం చేసిన వారికి కోర్టులో శిక్ష పడే విధంగా చూడాలన్నారు. సిబ్బందికి సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎస్పి తో పాటు డిఎస్పీ విజయ్ కుమార్ , సిసి చిరంజీవి, పోలీసు సిబ్బంది ఉన్నారు.



డీఎస్పీ కార్యాలయంలో వార్షికతనికి నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

# తిక్కరామయ్యస్వామి మఠం భూముల వివాదంలో నా పాత్ర లేదు

## - మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని తిక్కరామయ్యస్వామి మఠం భూముల వివాదంలో తన పాత్ర లేదని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. భూములకు సంబంధించి తిక్కరామయ్యస్వామి మఠం వద్ద ఆ ప్రాంత వాసులతో శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిక్కరామయ్యస్వామి మఠానికి సంబంధించి వారి సంబంధికులు హైకోర్టుకు వెళ్లారని హైకోర్టు ఆక్రమణలు తొలగించాలని ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఆ వివాదానికి సంబంధించి తమకు ఎలాంటి సంబంధం లేదన్నారు.

తిక్కరామయ్యస్వామి మఠానికి సంబంధించి 10 ఎకరాల భూమి అన్యాక్రాంతమైందని, తిక్కరామయ్యస్వామి వారసులు కోర్టుకు వెళ్లడంతో కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. కోర్టు తీర్పు ప్రకారం ఆక్రమించిన భూములను స్వాధీనం చేసుకోవాలని రెవెన్యూ శాఖకు హైకోర్టు నోటీసులు పంపిందన్నారు. రెవిన్యూ శాఖ, మున్సిపల్ శాఖకు దానికి సంబంధించిన భూములను స్వాధీనం చేసుకోవాలని చెప్పిందన్నారు. ఆ వివాదానికి సంబంధించి తమకు ఎలాంటి సంబంధం లేదని తమ పదవీకాలం మార్చి నెలలో ముగుస్తుందని అంత లోపు ఆ భూములలో ఉన్నవారు కోర్టుకు వెళ్లి స్టే తీసుకోవాలని ఆయన సూచించారు.



మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

# ఆంధ్ర అండర్ 14 బి జట్టు కు కె. రోహిత్ ఎంపిక

అనంతపురం సిటి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :

2026 ఫిబ్రవరి 13 నుండి 23 వరకు చెన్నైలో జరగనున్న అండర్ 14 ఇంటర్‌స్టేట్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు కె. రోహిత్ ఆంధ్ర అండర్ 14 బి జట్టుకు ఎంపికయ్యాడని ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ జట్టు చెన్నైకి ప్రయాణించే ముందు ఫిబ్రవరి 7 నుండి 10 వరకు విశాఖపట్నంలో జరిగే కోచింగ్ క్యాంప్‌లో పాల్గొంటుంది.కె. రోహిత్ హిందూపూర్‌కు చెందిన ఎడమచేతి వాటం చైనామన్ బౌలర్, అతను ఏ సీ ఏ సౌత్ జోన్ ఇంటర్‌డిస్ట్రిక్ట్ మ్యాచ్‌లలో అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చాడు. తరువాత అతను స్టేట్ ప్రాబబుల్స్‌కు ఎంపికయ్యాడు మరియు స్టేట్ ప్రాబబుల్ మ్యాచ్‌లలో 13 వికెట్లు తీసుకున్నాడు. అతను కోచ్ డి. సల్మాన్ నిపుణుల మార్గదర్శకత్వంలో హిందూపూర్‌లోని ఎం జి ఎం స్కూల్‌లో క్రమం తప్పకుండా ప్రాక్టీస్ చేస్తాడు.గుంతకల్ రైల్వే సబ్‌సెంటర్‌లో ఏ సీ ఏ క్రికెట్ కోచ్‌గా పనిచేస్తున్న ఏ సీ ఏ లెవల్ 0 క్రికెట్ కోచ్ అయిన ఎస్ ఏం డి. షోయాబ్, ఆంధ్ర అండర్ 14 బి జట్టుకు ఫీల్డింగ్ కోచ్‌గా నియమితులయ్యారు. ఆయన గతంలో అండర్ 16 మరియు అండర్ 19 రాష్ట్ర జట్లలో అనంతపురం జిల్లాకు ప్రాతినిధ్యం వహించారు.కె. రోహిత్ మరియు షోయాబ్ వారి రాబోయే ప్రయత్నాలకు మా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.



కే. రోహిత్

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏపిజిఇఏ జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగస్తులకు రావలసిన పాత బకాయిలు డిఏ, ఐఆర్, పిఆర్‌సి, సిపిఎస్ రద్దు, పాత పెన్షన్ పునరుద్దరణ, పాత బకాయిలు తదితర వాటిపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ రామునాయక్, రాష్ట్ర కార్యదర్శి హనుమంత్, తాలూకా అధ్యక్షుడు హర్షవర్ధన్, సెక్రటరీ వెంకటకృష్ణయ్య, అసోసియేషన్ ప్రెసిడెంట్ కృష్ణమోహన్, ఉపాధ్యక్షులు హరికృష్ణ, కార్యవర్గ సభ్యులు, ఇతర శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రిసి ఎస్ ఆర్ ఫండ్ తో పోలీసు శాఖకు 5 నూతన వాహనాలు అందజేసిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లె

## శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తాం ఎమ్మెల్యే

పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి పోలీస్ సబ్ డివిజన్ శాఖకు సిఎస్ఆర్ ఫండింగ్ కింద రూ,75. లక్షలతో 5, వాహనాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అందజేశారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణంలో వాహనాలకు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ఎమ్మెల్యే, మాజీమంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధురా రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పుట్టపర్తి ఆధ్యాత్మిక కేంద్రంలో పోలీసుల విధులు నిర్వహణ కత్తి మీద సాములాంటిదని పేర్కొన్నారు. ఈమధ్య జరిగిన సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాలను సత్యసాయి జిల్లా పోలీసులు కనీవినీ ఎరగని రీతిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా ప్రశాంతంగా నిర్వహించిన ఘనత మన సత్యసాయి జిల్లా పోలీ సులకు దక్కుతుందని అందుకు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ కు వారి పోలీస్ యంత్రాంగానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. మాజీమంత్రి పల్లె మాట్లాడుతూ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం శాంతి భద్రతల విషయంలో ఎక్కడ రాజీ పడదని పేర్కొన్నారు. ముఖ్యంగా సత్యసాయి జిల్లా పోలీస్ యంత్రాంగానికి ఎంతో మంచి పేరు ఉందని అందుకు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తీసుకుంటున్న చర్యలే కారణమన్నారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎక్కడ




.సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



వాహనాలను అందజేస్తున్న ఎమ్మెల్యే,

ఎలాంటి సంఘటనలకు తావులేకుండా ప్రజల భద్రత కు పోలీసులు తగిన పాత్ర పోషిస్తారని అందుకు ప్రజలతో పాటు ప్రజా ప్రతినిధుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం సీఎస్ఆర్ నిధులు ఇచ్చిన దాతలు ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ నిర్వా హకులు రాజీవ్, సాయి కృష్ణ, బిల్డర్స్ కిట్టు, బిల్డర్ ప్రదీప్ సాయి విఘ్నేశ్వర క్రషర్స్ నిర్వాహకులు సాయికుమార్ రెడ్డి, బిల్డర్ భువనేశ్వర్ రెడ్డి లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి ,జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌లు ప్రత్యేకంగా అభినందించి శాలువతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, పోలీస్ అధికారులు, జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ , రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, టీడీపీ కార్యదర్శి సామకోటి ఆదినారా యణ,టీడీపీ మండల కన్వీనర్లు కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా ఉంటారని పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో గురువారం నియోజవర్గంలోని 49 మందికి రూ.40 లక్షల 45వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఏ ఇబ్బంది వచ్చినా మీకు నేనున్నా అండగా అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్ర ప్రజలకు ఒక నమ్మకాన్ని భరోసాను ఇస్తున్నారని పేర్కొన్నారు. పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలిచి ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. కష్టసుఖాల్లో ప్రజలతో పాలుపంచుకొంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ను కూటమి ప్రభుత్వాన్ని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సిం ధూరరెడ్డి నీ ఎల్లప్పుడూ గు ర్తు పెట్టుకోవాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజ కవర్గ టిడిపి నాయకులు సామకోటి ఆదినారాయణ, గంగాధర్ నాయుడు, బోయ రామాంజనేయులు, విజయ్ కుమార్, వలి పి శ్రీనివాసులు, రామ కృష్ణ , మల్లి రెడ్డి, శెట్టి వారి జయచంద్ర ,గోపాల్ రెడ్డి, మైలే శంకర్ ,సింగిల్ విండో అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి,తుమ్మల మహబూబ్ బాషా, శివారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి

# అత్యంత ఖచ్చితంగా...యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే

## - గ్రామాభివృద్ధిపై పంచాయతీ అధికారుల దృష్టి అవసరం
## - గోరంట్ల మండలం మందలపల్లిలో...జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ స్పష్టం

గోరంట్ల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో ప్రజల వివరాలను అత్యంత ఖచ్చితత్వంతో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పంచాయతీ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ మందలపల్లి గ్రామ పంచాయతీని సందర్శించి, అక్కడ నిర్వహిస్తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను పరిశీలించారు. ప్రతి గ్రామ పంచాయతీలో పన్నుల వసూలుపై రెగ్యులర్‌గా సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. గ్రామాల్లో చేపడుతున్న శానిటేషన్ పనుల్లో నాణ్యత తప్పనిసరిగా ఉండాలని, గ్రామాల సమగ్ర అభివృద్ధి బాధ్యత పంచాయతీరాజ్ శాఖపై ఉందని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా అధికారులు సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. రాబోయే వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే అక్షర ఆంధ్రా సెంటర్లు ప్రతిరోజూ క్రమం తప్పకుండా నిర్వహిం చాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ విషయంలో వెల్ఫేర్ అసి స్టెంట్‌తో పాటు గోరంట్ల మండల ఎంపిడిఓ ప్రత్యేక పర్య వేక్షణ వహించాల ని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ, ఏఎన్ఎం, సంక్షేమ అసిస్టెంట్, సిబ్బంది పాల్గొన్నారు.



సర్వేలో ప్రజలు, అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

# అలరించిన వాయిద్య,గాన ప్రదర్శన

పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :

ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో తబలా వాయిద్యంతో కూడిన గానకచేరి భక్తులను ఎంతగానో. గురువారం శ్రీ సత్య సాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హయర్ లర్నింగ్ ప్రశాంత్ నిలయం క్యాంపస్కు చెందిన ఆర్ట్స్ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులందరూ తబలాలతో అద్భుతమైన వాయిద్యాన్ని ప్రదర్శిస్తుండగా, వ్యతిరేక విద్యార్థి బృందం వారి వాయిద్యానికి అనుగుణంగా జతులు కట్టి సంగీత గీతాలను ఆలపించారు. సంగీతానికి వాయిద్యానికి మధ్య జరిగిన హోరాహోరీ ప్రదర్శనతో ప్రశాంతి నిలయం మారుమ్రోగి పోయింది. అనంతరం విద్యార్థులు సత్యసాయి మహాసమాధి చెంత ప్రత్యేక పుష్పాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వారి తల్లితండ్రులు సత్యసాయి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




తబలాలను వాయిస్తున్న విద్యార్థులు.

# రూ.56 లక్షలతో శివాలయం సబ్‌స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరా మలింగేశ్వరస్వామి ఆలయం సమీపంలో దాదాపు 56 లక్షల రూపాయలతో ఆర్‌డిఎస్ఎస్ స్కీం కింద పునర్నిర్మించిన శివాలయం సబ్‌స్టేషన్‌ను శుక్రవారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ప్రారంభించారు. సబ్‌స్టేషన్ కిం దకు శివాలయం ప్రాంతం, ఓంశాంతినగర్, మెయిన్ బజార్, నవరంగ్ టాకీస్‌రోడ్డు, గాంధీకట్ట, పాతకోట, శ్రీరాములుపేట, బంకమడివీధి, చిన్నబజార్, అమ్మవా రిశాలవీధి, ఇందిరానగర్ ప్రాంతాలు డి-1 కిందకు వస్తాయి. డి-2 కింద నంద్యాల రోడ్డు, పోరాటకాలనీ, చర్చిసర్కి ల్, ద్వారకా కాంప్లెక్స్, సిపిఐ కాలనీలు వస్తాయి. సబ్‌స్టేషన్ పరిధిలో క్యాటగిరి-1 కింద 9388 సర్వీసులు, క్యాటగిరి-2 కమర్షియల్ కింద 2637 సర్వీసులు, క్యాటగిరి-3 ఇండస్ట్రియల్ కింద 184 సర్వీసులు, క్యాటగిరి-4 మంచినీటి సరఫరా కింద 61 సర్వీసులు కలిపి మొత్తం 12,240 సర్వీసులు సబ్‌స్టేషన్ పరిధిలో వుంటాయి. సబ్‌స్టేషన్ ప్రారంభించడం వల్ల ఆయా ప్రాంతాల్లో లోఓల్టేజి సమస్య లేకుండా మెరుగైన విద్యుత్ సరఫరా అయ్యేందుకు అవకాశం వుంటుంది. ఈ కార్యక్రమంలో ఏడిఈ ప్రభాకర్‌రావు, ఏఇ వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి



సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

# డ్రైనేజి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని నందలపాడులో జరుగుతున్న డ్రైనేజి పనులను శుక్రవారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పరిశీలించారు. గతంలో నందలపాడులో డ్రైనేజి నీరు ఉబికి వస్తుండడంతో స్థానికులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డికి విన్నవించారు. దీంతో ప్రస్తుతం నిర్మాణంలో వున్న డ్రైనేజి పైప్‌లైన్ పనులను ఎమ్మెల్యే పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. అలాగే తాడిపత్రి మున్సిపాలిటీ కోసం పట్టణంలోని ఆంజనేయస్వామి మాన్యం పక్కన పెన్నానది ఒడ్డున ఏర్పాటు చేయబోతున్న సోలార్ ప్లాంట్ స్థలాన్ని మున్సిపల్ అధికారులతో కలిసి జె.సి అశ్మిత్‌రెడ్డి పరిశీలించారు. అదేవిధంగా నందలపాడులోని సిఎస్ఐ చర్చిలో జరిగిన వివాహ వేడుకకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి హాజరై నవవధూవరులని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.



డ్రైనేజి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

# ఘనంగా శ్రీషిరిడిసాయినాథుని పల్లకిసేవ

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని సంజీవనగర్ 5వ రోడ్డులో వెలసిన శ్రీశివసాయిమందిరములో గురువారం శ్రీషిరిడిసాయిబాబా పల్లకిసేవను ఘనంగా నిర్వహించారు. మాఘమాసం పురస్కరించుకుని ఉదయం అర్చకులు మారుతిప్రసాద్‌శర్మ బాబాకు పంచామృతాభిషేకాలు, అర్చనలతో పాటు మధ్యాహ్నాహారతి, కాకడాహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్ర సాదాలు పంపిణీ చేశారు. అలాగే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



సాయిబాబా పల్లకి సేవ నిర్వహిస్తున్న దృశ్యం